ఒంద్రు మట్టిని తీసివేసే క్రేన్

విద్యుత్ మోటారు లేదా ఆయిల్ ఇంజను ద్వారా పని చేయును.

నిండు బక్కెటును లేవగల శక్తి 300 కి.గ్రా. నుంచి 400 కి.గ్రా. వరకు. తయారు చేయువారు:

కర్పక్ ఇండస్ట్రీస్

18.3.14, లాల్‌దర్వాజ, హైదరాబాద్2. Phone: 51680

హైదరాబాదు ఎడిషన్

ఉదయం

బుధవారం

24-5-1978

THE ANDHRA PATRIKA

Regd. No. H/HD 231

Licenced to Post Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION

పేజీలు 65

వెల 51 పైసలు

పుటలు 6

వెల 30 పైసలు





అమెరికా అంతరిక్ష పరిశోధనలో వస్తున్నం రెండు విశేషమైన కార్యక్రమాల పరిశీలనలో వున్నాయి. భూమికక్ష్యలో సూర్యరశ్మితో విద్యుత్శక్తిని పుట్టిస్తూ కేంద్రాన్నాకదానిని ఒక బ్రహ్మాండమైన ఆంటెనాను నిర్మించాలని శాస్త్రజ్ఞులు ఆలోచిస్తున్నారు. ఇందులో మొదటిది అంతరిక్షంనుంచి భూమికి మైక్రోవేవ్ విద్యుత్ తరంగాలను పంపుతుంది. క్రింద వాటిని విద్యుచ్ఛక్తిగా మారుస్తారు. రెండవ పరికరం అతిక్కువ ఖర్చుతో కమ్యూనికేషన్ సదుపాయాన్ని మరుకూరుస్తుంది. దీనిద్వారా రేడియో టెలివిజన్ కార్యక్రమాలను, టెలిఫోన్ సంభాషణలను నేరుగా ఇంటింటికీ ప్రసారం చేయువచ్చు.

'గ్రామీణ హైదరాబాదు' పేరుతో రాష్ట్రంలో మరో కొత్త జిల్లా జూన్ 5వ తేదీన అవతరణ

హైదరాబాదు, మే 23 ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబడే కొత్తజిల్లా 'రూరల్ హైదరాబాద్' జూన్ 5వ తేదీన అవతరిస్తుందని నేడిక్కడ అధికారికంగా తెలియవచ్చింది.

తెలంగాణా తదితర హైదరాబాదు జిల్లాకు చెందిన ప్రముఖులు నేడిక్కడ శ్రీ ఎం. భోజారెడ్డి అధ్యక్షతన సమావేశమయ్యారు. తెలంగాణ ప్రాంతంలోని జనసమాన్యంలో రాజకీయ చైతన్యాన్ని సృష్టించిన నాయకుడు, మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పేరిట కొత్త జిల్లాకు నామకరణం చేయాలని సమావేశం రాష్ట్రప్రభుత్వానికి సూచించింది.

స్వర్గీయ రంగారెడ్డి పేరును చిరస్థాయి చేయడానికి సంబంధించిన కార్యక్రమాన్ని రూపొందించడానికి సమావేశంలో స్మారక విజ్ఞానసంఘం కూడా ఏర్పాటు చేయబడింది.

ఈ సంఘానికి ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ముఖ్య పోషకుడిగా పశుగణాభివృద్ధి శాఖమంత్రి శ్రీ బి. రాందాస్, శ్రీ భోజారెడ్డి పోషకులుగా ఉంటారు. శాసన సభ ఉపసభాపతి శ్రీ కె. ప్రభాకర్‌రెడ్డి దానికి అధ్యక్షులు.

శ్రీ రంగారెడ్డి పేరును చిరస్థాయి చేయడానికి తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో పలు సూచనలు వచ్చాయి. వీటిలో విశ్వవిద్యాలయంలో ఆయన పేరిట ఒక పీఠాన్ని నెలకొల్పాలని, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వడం, ఒక వీధికి ఆయనపేరు పెట్టడం, ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించడం, ఉస్మాన్‌గంజ్ సమీపంలోని కొత్త మార్కెట్టుకు ఆయన పేరుపెట్టడం మున్నగునవి ఉన్నాయి.

వెనుకబడిన తెలంగాణా ప్రాంతాన్ని రాజకీయ చైతన్యం కల ప్రాంతంగా మార్చడానికి ఆయన చేసిన కృషిని వక్తలు ప్రశంసించారు. రెవిన్యూ మంత్రి హోదాలో ఆయన అనేక భూసంస్కరణలను తెచ్చిపెట్టారంటూ వారు నివాళి అర్పించారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్య పోషకుడిగా పశుగణాభివృద్ధి శాఖమంత్రి శ్రీ బి. రాందాస్, శ్రీ భోజారెడ్డి పోషకులుగా ఉంటారు. శాసన సభ ఉపసభాపతి శ్రీ కె. ప్రభాకర్‌రెడ్డి దానికి అధ్యక్షులు.

శ్రీ రంగారెడ్డి పేరును చిరస్థాయి చేయడానికి తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో పలు సూచనలు వచ్చాయి. వీటిలో విశ్వవిద్యాలయంలో ఆయన పేరిట ఒక పీఠాన్ని నెలకొల్పాలని, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వడం, ఒక వీధికి ఆయనపేరు పెట్టడం, ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించడం, ఉస్మాన్‌గంజ్ సమీపంలోని కొత్త మార్కెట్టుకు ఆయన పేరుపెట్టడం మున్నగునవి ఉన్నాయి.

వెనుకబడిన తెలంగాణా ప్రాంతాన్ని రాజకీయ చైతన్యం కల ప్రాంతంగా మార్చడానికి ఆయన చేసిన కృషిని వక్తలు ప్రశంసించారు. రెవిన్యూ మంత్రి హోదాలో ఆయన అనేక భూసంస్కరణలను తెచ్చిపెట్టారంటూ వారు నివాళి అర్పించారు.

ఏ. పి. కాంగ్రెస్ అధ్యక్షుడు

న్యూఢిల్లీ, మే 23 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నరసింహారావు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంయోజకుడిగా శ్రీ కె. విజయభాస్కరరెడ్డి ఎం.పి., నియమించారు. ఈ నియామకం లక్షణం ఆమలులోకి వస్తున్నది.

ఏ. ఐ. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీ కె. సి. పంత్ ఈ వివరాలను ప్రకటిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ అడ్‌హాక్ సంఘం కార్యనిర్వాహకులు, సభ్యుల పేర్లు తర్వాత ప్రకటింపబడుతాయని చెప్పారు.

కర్నూలు, మే 23: రవాణా శాఖ మంత్రి శ్రీ వెంగళరెడ్డిని స్థానిక ఆసుపత్రిలో మే రెండవ తేదీన చేర్చారు. శస్త్ర చికిత్స అనంతరం ఆయన కోలుకుంటున్నారు.

నిజాం నగలు తనిఖీ

బొంబాయి, మే 23 : ఫోర్ట్ ఏరియాలోని ఒక ఎక్స్‌చేంజి బంకులో ఆపజిట్ చేయబడిన నిజాం నగలను బెంగుళూరుకు చెందిన వర్తకుడు నేడు తనిఖీ చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ వర్తకుడికి ఇందుకు అనుమతి ఇచ్చింది.

దుబాయికు చెందిన ఒక పురాతన కళా ఇండాల వర్తకుని తరపున బెంగుళూరు వర్తకుడు వ్యవహరిస్తున్నారు. హైకోర్టు ఆదేశం మేరకు ఆయన బంకులో రు.20.25 కోట్లు డిపజిట్ చేశారు. ఈ మొత్తానికి నిజాంకు చెందిన 37 నగలను కొనుగోలు చేయడానికి ఆయన సంసిద్ధత వ్యక్తపరిచారు.

నిజాం నగలను దేశంలోని లమ్మి వేయడానికి ఇందుకు సంబంధించిన ట్రస్టు నిర్ణయించడాన్ని నిజాం మనుమరులు రాజకుమారి షతీరాతిమా బిజయా కోర్టులో సవాలు చేశారు. వేలంపాట ద్వారా ఆమోదం జరగాలని, పరిశీలనలు పాల్గొనడానికి కూడా అనుమతించాలని అమె కోరారు.

యు. సి. మంత్రి రాజీనామా ఉపసంహరణ

లక్నో, మే 23 : ఉత్తరప్రదేశ్ మంత్రి వర్గం నుంచి రాజీనామా చేసిన శ్రీముఖ్తార్ అనీస్ తమ రాజీనామా ఉపసంహరించుకున్నట్టు జనతా శాసనసభ పక్షం ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌శంకర్ కాకోడ్ విలేఖరులకు చెప్పారు.

కాంగ్రెసు, సి. పి. ఎం. తో కలిసి సమైక్య పోరాటానికి సి. పి. ఐ. ప్రయత్నాలు

న్యూఢిల్లీ, మే 23. దేశం ఎదుర్కొంటున్న అత్యంత ప్రధానమయిన సమస్యలపై ప్రధాన పక్షాలన్నీ సమైక్యంగా పోరాడాలని సి. పి. ఐ., సి. పి. ఎం., కాంగ్రెసు పక్షాలతో కూడిన ప్రజాస్వామ్య శక్తులు భారీఎత్తున దేశ వ్యాప్తంగా కార్య చరణకు పూనుకుని అవకాశాలను పరిశీలించాలని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది.

ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఈ లక్షిత భారత కార్యచరణం పీఠరూపంలో వుండాలి, ఎక్కడు ప్రేరణీయంచాలి అని పనయాన్ని సి. పి. ఎం. తోను, కాంగ్రెసు పార్టీతోను, ఇతర రాజకీయ పక్షాలతో సంప్రతించి జాతీయ మొదట వారంలో ఖరారు చేయడం, జరుగుతుందని సి. పి. ఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు వెల్లడించారు.

"ఈ సమైక్య పోరాటాన్ని నిర్వహించే ప్రయత్నంలో విసల మయినవి సి. పి. ఐ. స్వతంత్రంగానైనా దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించ గలదని అయిన అన్నారు.

పార్టీ కేంద్ర కార్యవర్గపు మూడు రోజుల సమావేశంలో జరిగిన చర్చల సారాంశాన్ని పత్రికల వారికి వెల్లడిస్తూ శ్రీ రావు ఈ విషయాన్ని విలేఖరులకు వివరించారు. అధిక ధరలు, నిరుద్యోగం, హరిజనులపై అత్యాచారాలు, కార్మిక సంఘాల హక్కులు, విద్యార్థులలో అశాంతి, భూ సంస్కరణలు, వ్యవసాయోత్పత్తుల ధరలు పెరిగి పోవడం, పోలీసు కాల్పులు, పోలీసుల అత్యాచారాలు మున్నగు అనేక సమస్యలపై ప్రధాన ప్రతిపక్షాలు సమన్వయంతో ఉద్యమించాలని శ్రీ రావు వివరించారు.

జూన్ 5వ తేదీన పోలీసు అత్యాచారాల నిరసన దినంగా పాటించాలని సి. పి. ఐ. కార్య వర్గం నిర్ణయించినట్లు శ్రీ రావు తెల్లడించారు. అరోజున దేశ వ్యాప్తంగా ప్రదర్శనలు, ధరణాలు, సభలు జరుపుతారు.

శ్రీముఖర్జీ దేశాయ్ లో సభలకి చేసిన వాగ్దానాలను చిల్లింద వలసినదిగా కోరుతూ ఆయన గ్రామం ముందు నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించేందుకు సి. పి. ఐ. పక్షం వారు కుడు గోవింద నాయర్‌ను అనుమతించాలని పార్టీ కార్య వర్గం నిర్ణయించింది.

ఆగ్రా కాల్పులపై వ్యాపు విచారణ జరిపించడం, పంత్ నగర్ విశ్వ విద్యాలయ ఆవరణనుండి సి. ఎ. సి. దళాలను ఉప సంహరించడం, ఉపాధ్యక్షుని ప్రవర్తనను గురించి దర్యాప్తు జరిపించడం, అక్కడ కార్మిక సంఘాల కోర్కెలను గుర్తించడం అన్న కోర్కెలపై ఈనిరసన దీక్ష జరుగుతుంది గుజరాత్ సమస్యపై కొన్ని సంవత్సరాల క్రితం ప్రధాని శ్రీ దేశాయ్ ఇదేవిధమైన ఆమరణాత్మక చర్యకు పూనుకున్న విషయాన్ని శ్రీ రాజేశ్వరరావు గుర్తు చేశారు. నిరసన దీక్ష ప్రారంభించడానికి ముందు శ్రీ వాజపాయ్ దేశంలోని వివిధ ప్రాంతాలల్లో పర్యటించి దీక్ష పట్టి పోవడం, పోలీసు కాల్పులు, పోలీసుల అత్యాచారాలను గురించి వివరించ గలరనికూడా ఆయన చెప్పారు.

జనతాలో వైరుధ్యాలు

జనతా పార్టీ నాయకత్వంలో గమనిస్తున్న వైరుధ్యాలు, సిద్ధాంతరాహిత్య ఘర్షణల పట్ల కమ్యూనిస్టు పార్టీ ఆందోళన వెలిబుచ్చింది.

కేంద్ర కార్యవర్గ సమావేశం అనంతరం విడుదలయిన పత్రికా ప్రకటనలో, జనతా పార్టీలో అంతరంగిక ఘర్షణల ఫలితంగా కొన్ని రాష్ట్రాలు పాలన యంత్రాంగం కూలిపోయే స్థితిలో ఉన్నాయని, మధ్యంతరాన్నికాల విజ్ఞాపన కూడా ఇందుకు తోడవడం పరిస్థితిని మరింత అస్తవ్యస్తం చేయువచ్చు అని హెచ్చరించింది.

అయితే ప్రభుత్వం, పాలన యంత్రాంగంపై తిరుగుబాటు పట్టు సంపాదించడానికి ఆర్. యస్. యస్. మద్దతులో ఓ. యల్. డి— జనసంఘ్ కూటమి చేస్తున్న ప్రయత్నానికి జనతా పార్టీలోని సెక్యూలర్, ప్రజాస్వామ్య, జాతీయ భావాలు గల వారినుంచి ప్రతిఘటన పెరుగుతున్నదని ఈ ప్రకటన పేర్కొన్నది.

యల్. ఐ. సి. కి ఢిల్లీ హైకోర్టు నోటీసు

న్యూఢిల్లీ, మే 23 : శ్రీ బి. రంజిత్ నారాయణ్‌శర్మ, మరి ఇద్దరు దాఖలు చేసిన రిట్ పిటిషన్ అనుమతికి అభ్యంతరాలు ఏవైనా వుంటే తెలియజేయవలసిందిగా ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచి జీవిత బీమా సంస్థకు నోటీసు జారీ చేసింది.

తమకు ఎల్. ఐ. సి. లోని ఇతర క్లాస్ 1. ఆఫీసర్లకు 1975 సం. మించి మూడేళ్లకు బోనస్ ఇవ్వాలని ఆదేశించాలని పిటిషన్ దారులు కోరారు. క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగులకు బోనస్ పునరుద్ధరించిన తృప్తిపట్టు చేతనాలలో కోతను రద్దు చేయాలని జీవన న్యాయం పెరుగుదలకు పరిహారం ఇవ్వ విషయంలో, తమను మిగిలిన ఉద్యోగులలో సమానంగా చూడాలని పిటిషన్ దారులు కోరారు.

కాంగ్రెస్ (ఐ) విజయం

బెంగుళూరు, మే 23: కర్ణాటకరాష్ట్రంలో తాలూకా లభివృద్ధి బోర్డులకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) ఘనవిజయం సాధించింది. 171 బోర్డులలోనూ 140 ఈ పార్టీ వశమైనాయి.

జనతాపార్టీ 24 బోర్డులలో మెజారిటీ సంపాదించింది.

న్యూఢిల్లీ, మే 23: రెడ్ యూనియన్ హక్కులకు భంగం కలిగించే పారిశ్రామిక సంబంధాల బిల్లు కువ్యవిరోధంగా జూన్ 28 వతేదీన 'రెడ్ యూనియన్ హక్కులదినం' పాటించవలసిందిగా లభిత భారత రెడ్ యూనియన్ కాంగ్రెస్ పిలుపు ఇచ్చింది.

శ్రీమతి గాంధీతో రాజీ ధోరణి విమర్శిస్తూ 16 మంది సీనియర్ కాంగ్రెస్ నాయకుల ప్రకటన

న్యూఢిల్లీ, మే 23: జనతా పార్టీ దుష్ట పరిపాలనకు, ప్రజల శక్తులకు వ్యతిరేకంగా పోరాటం జరిపేందుకు శ్రీమతిగాంధీ నిరంకుశ నాయకత్వంతో రాజీపడడం మార్గం కాదని రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ జగజీవన్ శాస్త్రితో సహా 16 మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొనారు.

"పార్టీకి ఒకటిన పేరుపెట్టుకున్నారు. సమస్త నాయకత్వ సిద్ధాంతాన్ని అవలంబించాలి. ఆయన తాము పార్టీని నడిపే తీరును నిర్ణయించుకున్నారు. సంజయ్‌గాంధీ రాజకీయ పునర్జన్మ గురించి మాట్లాడుతున్నారు. సంజయ్ జామీను రద్దుకు నిరసనగా అజాంగఢ్ వోటర్లు పార్టీ అభ్యర్థిని గెలిపించినట్టు ఆయన చెప్పుకున్నారు. ఎమర్జెన్సీని సమర్థిస్తున్నారు తమలోని అణుమాత్రం మార్పు లేదని, పురాతన దుష్ట ధోరణులను మరింత గట్టిగా సమర్థించదలచుకున్నామని శ్రీమతి గాంధీ స్పష్టం చేశారు.' అని ఈ నాయకులు ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ కార్యక్రమాలు, విధానాలు, అదర్శాలు ప్రజలకు వివరించి పార్టీ విశ్వాసాన్ని నిలకడ కట్టవలసిందిగా వారు కాంగ్రెస్ వాదులను వారు కోరారు.

పిల్లీలో జరిగిన జాతీయ రాజకీయ మహాసభ అనంతరం కాంగ్రెస్‌ను నాశనం చేసే ప్రయత్నాలకు వ్యవస్థీకరుగుతుందని ఆరోపించారు. రెండు వివరాలకు తీసుకుని తారస్థాయి స్థాయిలో తమను పోలీసులు 1976 మే 1 నుంచి 10వ తేదీ మధ్య అక్రమంగా నిర్బంధించి హింసించారన్నది ఆరోపణ. దీనిని పోలీసులుపూర్తిగా నిరాకరించారు.

బెంగుళూరులో తిరిగి షా విచారణ

బెంగుళూరు, మే 23: కర్ణాటకలో ఎమర్జెన్సీ అత్యాచారాలపై బెంగుళూరులో షా కమిషన్ విచారణ తిరిగి బుధవారంకానున్నది. ఈ విచారణలో 40 మంది సాక్ష్యులను విచారిస్తారు.

ఈనెలలో ఇంతకుముందే శ్రీ లారెన్సు ఫెర్నాండెస్, ఇతర మీసా నిర్బంధితులు తమపై జరిగినట్లు చెప్పిన అత్యాచారాల గురించి ఈ కమిషన్ కొంత విచారణ జరిపింది. దీని ఆధారంగా బుధవారం నాడు తమ ప్రవర్తనకు కారణాలను వివరించవలసిందిగా ఏడుగురు అధికారులను కమిషన్ ఆహ్వానించింది. రెవు వివరాలను తీసుకుని తారస్థాయి స్థాయిలో తమను పోలీసులు 1976 మే 1 నుంచి 10వ తేదీ మధ్య అక్రమంగా నిర్బంధించి హింసించారన్నది ఆరోపణ. దీనిని పోలీసులుపూర్తిగా నిరాకరించారు.

చైనాతో చెలిమి విషయంలో రష్యాకు జగ్‌జీవన్ హామీ

మాస్కో, మే 23 భారత రక్షణ మంత్రి శ్రీ జగజ్జీవనరామ్ మాస్కో చేరుకున్న కొద్ది గంటల్లోనే సోవియట్ రక్షణమంత్రి మార్షల్ ఉస్తినోవ్‌తో చర్చలు ప్రారంభించారు.

రెండున్నర గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో సోవియట్ విదేశాంగ శాఖ ప్రతినిధి, సైనిక దళాల అధికారులు, భారత రాయబారి శ్రీ ఐ. కె. గుజ్రాల్, రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ సుశీల్ చౌధరీ ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

చర్చను ప్రారంభిస్తూ, భారతదేశం అనుసరిస్తున్న అలీన విధానానికి మార్షల్ ఉస్తినోవ్ మద్దతు వెల్లడించారు. భారత దేశంలోపేదల కావాలని రష్యాదేశం వాంఛిస్తున్నదని ఆయన చెప్పారు.

తమ మాస్కోయాత్రను సౌహార్ద్ర పర్యటనగా శ్రీ జగ్‌జీవన్‌రామ్ తమ సమావేశంలో అభివర్ణించారు. దేశ రక్షణ విషయంలో సోవియట్ సహకారం లభించినట్టే జాతీయ స్వావలంబన కృషిలో కూడా భారత దేశానికి తోడ్పడులభించగలదని తాము విశ్వసిస్తున్నట్టు ఆయన చెప్పారు.

చైనాతో సహా ఇరుగు పొరుగు దేశాలతో సామరస్యానికి, స్నేహానికి భారతదేశం కృషి చేస్తున్నదని, అయితే ఏదేశంతో సంబంధాలూ మరొకదేశంతో స్నేహానికి అడ్డు రాకూడదనేదే భారత దేశ విధానమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పినట్టు తెలుస్తున్నది.

మార్షల్ ఉస్తినోవ్ చర్చల అనంతరం చేసిన విందుకు ఉన్నత సైనిక అధికారులు హాజరైనారు. భారత దేశానికి సోవియట్ పోరాటకాలంనుంచీ సోవియట్ యూనియన్ నుంచి ఉత్తేజం లభించిందని, ఆదర్శాలలో ఏకీభావం ఇతరుదేశాల స్నేహ సహకారాలు లభిస్తాయని దోహదం చేసిందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ తమ ప్రసంగంలో చెప్పారు.

నిరాయుధీకరణ, ఆయుధవ్యాప్తి నిరోధం విషయంలో భారత్ వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు.

చరణ్ ఆమోదంతోనే విమర్శ: రాజ్‌నారాయణ్

న్యూఢిల్లీ, మే 28 : ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రాంనరేష్ యాదవ్ రాష్ట్ర శాసనసభ జనతా పక్షం విశ్వాసాన్ని పొందలంటూ జనతా పక్షం పార్లమెంటరీ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని విమర్శిస్తూ అదివారం తాను చేసిన ప్రకటన దేశీయాంగ మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌కు చదివి వినిపించడం, ఆయన ఆమోదం పొందడం జరిగిందని కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ రాజనారాయణ్ శిలిలుజేశారు.

తన ప్రకటనతో శ్రీ చరణ్‌సింగ్ పూర్తిగా ఏకీభవించినట్టు ఆయన చెప్పారు.

జనతాపార్టీ కార్యనిర్వాహకులు యు. పి లనమ్మతి పక్షం వారికి ప్రోత్సాహం ఇచ్చారు వారిని నిలబెట్టాలని నిందని శ్రీ రాజనారాయణ్ అన్నారు.

శ్రీ సత్యప్రకాశ్ మాలవీయ చేసినందుకు శ్రీ యాదవ్ పార్టీ అధ్యక్షుడు ప్రకటనను గా ఒక మంత్రి కాని వ ఉన్న

భారత్‌కు యురేనియం: కార్టర్ నిర్ణయాన్ని త్రోసివేసే యత్నం

వాషింగ్టన్, మే 23

భారత్‌కు యురేనియం ఎగుమతులు జరుగడానికి అనుమతి ప్రసాదిస్తూ అధ్యక్షులు శ్రీ కార్టర్ తీసుకున్న నిర్ణయాన్ని త్రోసి పుచ్చాలని తీర్మానానికి ప్రతినిధుల సభ సభ్యులు 57 మంది మద్దతు ప్రకటించారు.

భారత్‌కు రైసెన్సు ఇవ్వడాన్ని తమ వ్యతిరేకిస్తున్నామని పలువురు ప్రకటనలో తెలిపారు. అణుశక్తికి సంబంధించిన సమస్యలను అంతర్జాతీయ రక్షణల క్రింద వుంచడానికి భారత్ నిరాకరించడం తమ ఈ నిర్ణయానికి కారణంగా వారు వివరించారు.

సెనెట్ మెజారిటీతో అధ్యక్షుని నిర్ణయాన్ని త్రోసివేయగల అధికారం కాంగ్రెసు కున్నది.

చెన్నారెడ్డి పర్యటన

హైదరాబాదు, మే 23 : ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పర్యటన కార్యక్రమం మార్పు చేయబడింది. కొత్త కార్యక్రమం ప్రకారం ఆయన 24వ తేదీన విమానంలో హైదరాబాదు నుండి బెంగుళూరుకు బయల్దేరి వెళ్తారు. 24 నుండి 29 వరకు ఆయన నందీ హిల్స్‌లో ఉంటారు 30న బెంగుళూరు సందర్శిస్తారు. మార్నాడు మంగుళూరు, పుంగేరీలను సందర్శిస్తారు.

జూన్ 1న ఆయన బెంగుళూరు తిరిగి వస్తారు. సాయంత్రం హైదరాబాదు చేరుకుంటారు.

కాంగ్రెస్ (ఐ) నాయకులు

న్యూఢిల్లీ, మే 23 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నరసింహారావు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంయోజకుడిగా శ్రీ కె. విజయభాస్కరరెడ్డి ఎం.పి., నియమించారు. ఈ నియామకం లక్షణం ఆమలులోకి వస్తున్నది.

ఏ. ఐ. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీ కె. సి. పంత్ ఈ వివరాలను ప్రకటిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ అడ్‌హాక్ సంఘం కార్యనిర్వాహకులు, సభ్యుల పేర్లు తర్వాత ప్రకటింపబడుతాయని చెప్పారు.

31 వ తేదీన మూడవ దఫా బంగారం వేలం

మార్కెట్‌లో ధర తగ్గుదల

బొంబాయి, మే 23 : ప్రభుత్వం వద్ద: బంగారం నిల్వల సమీకరణ మూడవ దఫా వేలం ఈనెల 31వ తేదీన జరుగుతుందని రిజర్వుబాంకు నేడు ప్రకటించింది.

ఈ నెలలోని మొదటి రెండు వేలం పాటలు కూడా జరిగాయి. రెండు టన్నుల బంగారం కొనుగోలుకు రెండు వేలం పాటలలో పెండర్లు వచ్చాయి. వీటిని రిజర్వు బాంకు ఆమోదించింది. ఈ పర్యాయం మిల్లైసెన్సులు ఉన్న బంగారం డీలర్ అయినా ఒక పెండరు మాత్రమే పెట్టడానికి అనుమతించారు.

మే 16వ తేదీ వేలంలో కొనుగోలు చేసిన వారికి బంగారం అప్పగించడం ప్రారంభించడంతో నేడు 10 గ్రాముల బంగారం ధర రు. 25 తగ్గిపోయింది.

బొంబాయిలో నేటి సాయంత్రం స్టాండర్డ్ బంగారం పది గ్రాముల ధర రు. 675కి మద్రాసులో రు. 725 కి తగ్గింది.

జంట నగరాలలో చల్లని వాన జల్లులు

హైదరాబాదు, మే 23: వడగాడ్పులతో హైరాన పడుతున్న జంటనగరాల వాసులకు ఈరోజు సాయంత్రం కురిసిన వాన జలులు ఎంతో హాయినిచ్చాయి. ఉరుములు, మెరుపులతో వాన కురిసింది.

గత శుక్రవారంనుండి ఈరోజు మధ్యాహ్నం వరకు రాష్ట్రంలో వడదెబ్బవల్ల మరణించిన వారి సంఖ్య మున్నెన్నడు ఒకటి చేరుకున్నది.

సాయంత్రం ఆరుగంటలకు కొద్దిగా ప్రారంభమైన జల్లు తర్వాత కుంభవృష్టిగా మారింది. వల్లపు ప్రాంతాలు కొన్ని జలమయమయ్యాయి.

ఇదిలా ఉండగా భద్రాచలం, పరిసర ప్రాంతాలలో నిన్నటి వరకు వడదెబ్బతగిలి పదకొండు మంది మరణించారు. వీరిలో ఆరుగురు భద్రాచలం పట్టణంలో మిగతా ఐదుగురు భద్రాచలం డివిజన్‌లో మరణించారు. భద్రాచలంలో మరణించిన వారిలో ఇద్దరు సాధువులు కూడా ఉన్నారు.

నిన్న భద్రాచలంలో ఉష్ణోగ్రత 120 డిగ్రీల ఫారిన్‌హీట్ ఉన్నది.

ఆగ్రాలో తాజమహాలీముందు ఇరవై రెండేళ్ళ యువతి నిన్న వడదెబ్బకు స్పృహ తప్పి పడిపోయి తర్వాత మరణించింది. ఈమె తమిళనాడు నుండి వచ్చింది. మరో ముగ్గురు కూడా వడదెబ్బకు ప్రాణాలు కోల్పోయారు.

85 మందికి పైగా మృతి

భారత్‌లోని ఉత్తర, మధ్య తూర్పు ప్రాంతాలలో వడదెబ్బకు ఇంతవరకు ఎనభై ఐదుమందికి పైగా మరణించారు. వీరిలో 47 మంది బీహారులో, ఇరవై ఐదుమంది ఉత్తర ప్రదేశ్‌లో ముగ్గురు మధ్య ప్రదేశ్‌లో రాయపూర్‌లో మరణించారు. భద్రాచలంలో మరణించిన పదకొండుమంది కూడా వీరిలో ఉన్నారు.

పంజాబు ప్రభుత్వం వడగాల్పులు తీవ్రమైన కారణంగా బడివేళలను తగ్గించింది.

పోలీసు అధికారి అబద్ధపు సాక్ష్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 23

శ్రీమతి రమాబాబీ అనే భర్త మార్చి 29, 30వ తేదీరాత్రి ప్రయాణంచిన రిక్షా మనిషిని గుర్తించి, న్యాయస్థానంలో ఏ జరు వరకు వలసినదిగా ఈ సంఘం పోలీసులను ఆదేశించ లేదనీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. రమణారెడ్డి అన్యాయం చేయుచున్నారనీ న్యాయమూర్తిస్థి ముక్తదార్ వ్యాఖ్యానించారు.

నల్లకుంట పోలీసు స్టేషన్‌లో జరిగిన ఉదంతాన్ని ఇక్కడ హైకోర్టులో విచారణ జరుపుతున్నది (న్యాయమూర్తి శ్రీముక్తదార్ సంసం ఎదుట ఈ కూడా సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీ రమణారెడ్డి ఎంసం న్యాయవాది శ్రీ రవిద్ ప్రశ్నలకు జవాబులు చెబుతూ, రిక్షా నడిపే వ్యక్తిని న్యాయ స్థానంలో హాజరుపరచ వలసినదిగా ఈ సంఘం కోరిన మీదటనే తాము రిక్షా నడిపే వ్యక్తి శ్రీ పద్మా రెడ్డిని బీబీ నగర్ మీదుగా వళ్ళగూడా వెళ్ళి కనుగొనట్లు చెప్పారు.

శ్రీ రమణా రెడ్డి ఈ విధంగానే చెప్పగానే తమకు రిక్షా నడిపే వ్యక్తిని గుర్తించి న్యాయ స్థానంలో హాజరు ఇరపవలసిందిగా ఆదేశించ లేదనీ, మార్చి 29, 30వ తేదీ రాత్రి నల్లకుంట పోలీసు స్టేషన్‌లో ఉన్న పోలీసు అధికారుల పేర్ల జాబితా మాత్రమే అడిగామనిన్యాయమూర్తి చెబుతూ పై విధంగా వ్యాఖ్యానించారు.

ఒక సందర్భంలో న్యాయమూర్తి ముక్తదార్ "మీరు గౌరవ నీయమైన పోలీసు అధికారి. యదార్థాన్ని దాచవద్దని మిమ్మల్ని కోరుతున్నాను అనికూడ అన్నారు.

నల్లకుంట పోలీసుస్టేషన్‌ను నాయమూర్తి సంఘం సందర్శించినపుడు 20 ఖాళీ బీరు సీసాలు కనుగొన్న విషయాన్నిగూర్చి న్యాయమూర్తి ముక్తదార్ పక్షిని ప్రశ్నించి నప్పుడు న్యాయమూర్తి సంఘం పోలీసు స్టేషన్ సందర్శించిన సేపు తాము సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను విచారించగా ఒక ఎత్తైన టేకెనులో నాటిని స్వీకరం చేసుకోవడం జరిగిందనీ నల్లకుంట పోలీసుస్టేషన్ వద్దగల సాయుధ పోలీసుదళంవారు పోలీసుస్టేషన్‌లోని మరుగు దొడ్డికి వెళ్లేటప్పుడు ఆ సీసాలతో నీరు తీసుకు వెళ్లేందుకు వాడుతున్నారని శ్రీ రమణారెడ్డి మంగళవారం సంఘం ఎదుట సాక్ష్యమిస్తూ చెప్పారు.

మరుగుదొడ్డిలో పెద్ద నీళ్ళ డబ్బాఉంది కదా అని న్యాయమూర్తి ముక్తదార్ అనగా దానిని తాము గమనించలేదనీ, ఇప్పటికీ ప్రత్యేక పోలీసుదళం అక్కడ ఉన్నారని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చెప్పారు.

అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీసు—2 నుండి ఇన్ స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్‌వరకు గల పోలీసు ఉన్నతాధికారులతో చర్చించిన పిదపనే ఎస్ ఇన్ స్పెక్టర్, నుంకి ఇద్దరు కానిస్టేబుళ్ళపై చర్య సూచించం జరిగినట్టు శ్రీ రమణారెడ్డి న్యాయవాది శ్రీ రవిద్ ప్రశ్నలకు బదులుగా చెప్పారు.సి.ఐ.డి అధికారుల అజ్ఞాత ఏప్రిల్ 6వ తేదీన తమ మాస్కిం మెట్రోపోలిటన్ ఆసుపత్రిలో రమీజాబీ స్టేట్‌మెంటు తీసుకొన్నామని, అదేరోజు రాత్రి 7 గంటలకు కాని గూడా పోలీసు సర్కిల్ కార్యాలయంలో సబ్‌

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అమ్మకాలు

నెల్లూరు మండలము

వేలము నోటీసు

నెల్లూరు ఫారెస్ట్ డివిజను నందలి అత్మకూరు, కావలి, నెల్లూరు రేంజులో ప్రభుత్వము వారిచే నరుకబడి నిల్వ చేయబడియున్న వంట చెరకు మరియు వౌక కర్ర యూనిట్లు విక్రయించు 1978—79 సంవత్సరమునకుగాను నెల్లూరు నందలిఆటవీ శాఖాధికారి కార్యాలయావరణమున తే. 29.5.78 ది మధ్యాహ్నము గం. 2 ల నుండి నెల్లూరు నుండి ఆటవీ శాఖాధికారిచేగాని లేక వారి అనుమతి పొందిన అధికారులవారిచేగాని జరుపబడును.

యూనిట్ల వివరములు, మరియు వేలపు నిబంధనలు నెల్లూరునందలి నెల్లూరు మండలాటవీ శాఖాధికారిగారి కార్యాలయమునుండి గాని, లేక అత్మకూరు, కావలి, నెల్లూరుఆటవీ రేంజర్లవారి కార్యాలయమునుండి గాని పొందవచ్చును.

(సం) బి. వెంకట నారాయణ
మండల ఆటవీ శాఖాధికారి,
నెల్లూరు

DIPR No. 472/Advt/78

నంద్యాలలో రు. 3.6 కోట్ల ఖర్చుతో సహకారనూలుమిల్లు

నంద్యాల, మే 23: రూ. 3.60 కోట్ల ఖర్చుతో సహకార రంగంలో ఒక నూలు మిల్లు త్వరలో ఇక్కడ స్థాపించడం జరుగుతుంది. కావలసిన వాటా ధనం సేకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ స్పిన్నింగు మిల్లు 1975 లో రిజిస్టరు అయింది. దీనికి కావలసిన పారిశ్రామిక లైసెన్సు కూడా వచ్చింది. కాని వాటా మూలధనం సేకరించడానికి మొన్న అక్రమారం అధికారులలోను, బ్యాంకుల అధికారులతోను ఒక సమావేశం జరిగింది. ప్రతినిధులలో పత్తి పండించే రైతులకు రుణాలు ఇచ్చి ఆమొత్తాన్ని వాటా మూలధనంగా జమ కట్టు నిర్ణాటు చేస్తారు. ఈ పథకం పత్తి పండించే రైతులకు, నూలు వాడకందార్లకు జరగా వర్తిస్తుంది. ఈ పథకం ప్రకారం పత్తి పండించేవారు, చేనేత పనివారు రూ. 60 లక్షలు వాటా మూలధనంగా కట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్.డి.డి.బి. దీనికి సహకారంగా వాటా చెల్లిస్తుంది. మిగతా మొత్తాన్ని పారిశ్రామిక లభిస్తుంది ఆ బ్యాంకు భర్తీ చేస్తుంది. జిల్లా కలెక్టరు శ్రీ కాకి పాండురంగ నంద్యాల ఆవిరి బోర్లోని పత్తి పండించే వారిని, చేనేత పని వారిని స్పిన్నింగ్ మిల్లు స్థాపనకు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

తిరుపతిలో లెవెల్ క్రాసింగువద్ద ఓవర్ బ్రిడ్జికి విజ్ఞప్తి

తిరుపతి, మే 23: తిరుపతిలో వోవర్ బ్రిడ్జి నిర్మాణానికై శాసనసభ్యులు శ్రీ ఏ. శేషారెడ్డి ఈ విధంగా ప్రకటన్నిచ్చారు. ఈ తీర్థయాత్రాస్థలానికివచ్చే యాత్రికులు నగరానికి చేరుకుని ముందుగా లెవెల్ క్రాసింగు వద్ద 35 నిముషాలు నిలబడిపోవలసి వస్తుంది. ఒకసారి రైలు గేటు మూసిన తరవాత ఎప్పుడు తెరుస్తారో తెలియదు. మొన్న తిరుపతి వచ్చినప్పుడు ముఖ్యమంత్రికి కూడా ఈ అనుభవం తప్పలేదు. రేణిగుంటలో రైలు ఎక్కడానికి ప్రయాణికులు ఒక గంట ముందుగా బయలుదేరవలసి వస్తోంది. ఆదేవిధంగా తిరుపతి వివాహాక్రియలో వివాహం ఎక్కడానికి కూడా చాలాసార్లు ప్రయాణికులు ఆలస్యంగా చేరుకోవడం వల్ల రైలు,వివాహం దరకక తిరిగివస్తుంటారు.

కేంద్ర రాష్ట్ర మంత్రులకు, పెద్ద పెద్ద ఆంధ్ర నాయకులకు ఈ సమస్యపై కొన్ని వందల సార్లు మెమొరాండాలు పెట్టడంజరిగింది. దీని నివారణం ఎవరూ పట్టించుకోవట్లేదు. చిత్తూరులో అవసరం లేదంటూ వోవర్ బ్రిడ్జి కట్టారు. కావలసిన చోట కట్టరు. తిరుపతి ప్రజలు దీనిని గూర్చి ఎందుకు అందోళన చెయ్యరని తమిళనాడు నుండి ప్రయాణం చేసిన యాత్రికులు ఆశ్చర్యపడ్డారు.

స్టేషన్ వోవర్ కట్టె ముందుగా లెవెల్ క్రాసింగు వద్ద ట్రాఫిక్ పోలీసులను పెట్టాలి. టి. టి. డి. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర రైల్వేశాఖ సహకారం వోవర్ బ్రిడ్జి కట్టి ప్రయత్నం చెయ్యాలి.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి ఆదివారం ఈనెల 20న ఆర్కే హోండులాం వావుస్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఇందులో, చేనేత శాఖ మంత్రి శ్రీ పి. వి. చౌదరినికూడా చిత్రంలో చూడవచ్చును.

ప్రతి ప్రాథమిక కేంద్రానికి రూ. 80 వేలు మంజూరు

తిరుపతి, మే 23: పాకాల వద్ద క్రిష్ణాపురంలో 70 రోజులు జరిగిన ఎన్. ఎస్. ఎస్. శిబిరానికి ముగింపు సమావేశంలో మెడికల్ సర్వీసు అడిషనల్ డైరెక్టరు శ్రీ డి. భాస్కరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.80 వేలు చొప్పున వీటికి అనుబంధ సంస్థలకు ఒక్కొక్క దానికి రూ. 2 లు చొప్పున ప్రభుత్వం మంజూరు చేసింది. కాబట్టి ఈ గ్రామీణ కేంద్రాలలో మందులు లేదన్న సమస్య లేదని అన్నారు. ఎన్.సి.సి. శిబిరాల్లో ఏదోఒక శాఖకు చెందిన వారేకాక, వైద్య, ఇంజనీరు శాఖలలోని విద్యార్థులను కూడా మిళితం చేసి శిబిరాన్ని వ్యవస్థీకరిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. ఎస్.వి. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. రామసుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఎన్. ఎస్. ఎస్. డైరెక్టరు శ్రీ నారాయణ నాయుడు స్వాగతం పలికారు. సర్వశ్రీ ఎం. ఎల్. కాంతారావు చంద్రగిరి తాలూకా తాశీల్దారు నారాయణ ప్రసంగించారు. శ్రీ సి. కె. ఆర్థ్ జయరావు కృష్ణన్ వందన సమర్పణ చేశారు.

ఇష్టంలేని పెళ్లి చేస్తే వచ్చేనష్టం

పులివెందుల, మే 23: ఇక్కడికి 4 కి. మీ. దూరంలో ఉన్న వెలమ వారి పల్లెలో ఇటీవల ఆహ్వానోత్సవం జరిగింది.

ఈ పల్లెకు సమీపంలోని గంగాదేవి పల్లెలో వేమారెడ్డి అనే ఆతనికి, వెలమ వారి పల్లెలోని లీలావతమ్మకు వివాహం జరిగి ఒక నెల అయింది.

నూతన వధూవరుల మధ్యసీంజరిగిందో చెప్పలేం కాని ఒకపాట రాత్రి హఠాత్తుగా వేమారెడ్డి వెలమవారి పల్లె వచ్చి కూడాగారింటి మిద్దెపై పడుకొని ఉన్న తన భార్య గొంతు పిసికి చంపి మెడలోని బంగారు, తాళిబొట్టు సరుడు పీక్కొని పరిపోయాడు.

పెళ్ళి జరిగి వెలయిన తిరగి లేదని, వేమారెడ్డికి అమ్మాయిపై అయిష్టతే కారణమని పిల్లల తండ్రి పోలీసు స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చారు. సి.ఐ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. శ్రీనారెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

పకటన

త్వరిత కాలములో, భక్తులకు దేవతా పూజా విధానమును ప్రతి రోజూ సాయంకాలము గం. 5—30 నుండి 6—30వరకు పునితమైనగా నేర్పుటకు తగు ఏర్పాటు చేయుచున్నాము. ఇందు నిమిత్తము "సర్వ దేవతా పూజా విధానము" అను ఒక పుస్తకము (వెల రూ. 1—00) కూడా ప్రచురించబడినది.

పూజా విధానమును నేర్చుకొను వారు తేది 31—5—1978 లోగా, ఈ క్రింది సంతకము చేసినవారిని కలుసుకుని రిజిస్టరులో తమ పేరును నమోదు చేయించుకొని, తరగతులు ప్రారంభమవు తేదీ, స్థలము, వగైరాలు తెలుసుకొనవచ్చును.

పి. ఆనందరావు మొదలియారు,
జాయింటు కమీషనరు (ఎస్)
ఎండోమెంట్సు డిపార్టుమెంటు.
తిలకిరోడ్, హైదరాబాద్—1.
ది. 20—5—1978.

శ్రీశైల దేవస్థానము, శ్రీశైలము

టెండరు నోటీసు

నెం. 1000/C1/78 తేది: 8.5.78.

శ్రీశైల దేవస్థానమునకు కావలసిన స్టేషనరీ సామానులకు స్టేషనరీ సరఫరాదారుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. స్టేషనరీ సప్లయి చేయుటకు ఆసక్తి గల సరఫరాదారులు ఏ ఏ స్టేషనరీ కావలసినది, దాని పరిమాణములు మరియు టెండరు కండిషన్లు దేవస్థానము పని వేళలు వేళలో 20.5.78 లోగా తెలుసుకొని 25.5.78 సా. 4 గం. లోగా టెండర్లు దాఖలు చేయవలెను. టెండర్లు అదే రోజు సాయంకాలము 5 గం. లకు తెరువబడును. టెండరుదార్లు హాజరు కావచ్చును. షరా:— స్టేషనరీ పరిమాణములను తెలుసుకొను టెండరుదారు 20.5.78 తరువాత వచ్చు టెండరుదారులు 25.5.78 తరువాత వచ్చు టెండర్లు నిరాకరించుటకు కార్య నిర్వహణాధికారిగారు అధికారము కలిగి యుందురు.

(సం) కే. కేశవులు

ప్రకటన

త్వరితకాలములో "ఆగమశాస్త్ర పాఠశాల"ను ఏర్పాటు చేయ దలచు చున్నాము. ఈ పాఠశాలలో 1. శైవ, 2. వైదిక, (స్మార్త) 3. పాంచరాత్ర 4. వైఖానస 5. తంత్రసార (వామ) 6. వీర శైవ, 7. గ్రామదేవతా, 8. వాత్సాద వైష్ణవులకు సంబంధించిన ఆగమశాస్త్రములు చెప్పబడును.

ఇందు చేరదలచు విద్యార్థులు పై "8" ఆగమశాస్త్రములో తాము చదువదలచుకున్న ఆగమ శాస్త్రమును తెలుపుచూ తేది: 31—5—1978 లోపల ఈ క్రింద సంతకము చేసిన వారికి దరఖాస్తులను పంపవలెను. విద్యార్థులకు కొంత ఆలవెన్సు యిచ్చుటకు కూడా నిర్ణయింపబడినది.

ఉపాధ్యాయులుగ చేరదలచిన వారు, వారి యొక్క అర్హతలను చూపు యోగ్యతాపత్రములతోనూ ది. 31—5—1978 లోపల దిగువ సంతకము చేసిన వారిని స్వయముగా కలుసుకొని, వివరములు తెలుసుకొని దరఖాస్తులను యివ్వవలెను.

పి. ఆనందరావు మొదలియారు,
జాయింటు కమీషనర్ (ఎస్)
ఎండోమెంట్సు డిపార్టుమెంటు.
తిలకిరోడ్, హైదరాబాద్—1.
ది. 20—5—1978.

మీ వయస్సు 12-15 సం॥ మధ్యనా?

అయితే ఒక మిత్రునికి లేఖ వ్రాసి

బహుమతి గెలవండి!

(1.8.63 కి 31.7.66 కు మధ్య జన్మించినవారు ఈ పోటీకి అర్హులు)

నియమము: "పోస్ట్‌మాన్ నాకు అత్యంత మిత్రుడు"

(Postman is my Best Friend)

పోటీ: 500 మంది 1000 పదాలు. మీరు వ్రాసే లేఖ ఇంగ్లీషు, హిందీ లేదా రాష్ట్రాంగంలో గురించిన ఏ భావలో వయినా ఉండవచ్చు. స్వంత భావాలు, శైలి, స్వవ్రతి, సొంత భావ ప్రకటనకు గుర్తింపు ఇస్తారు. పిల్లాడేవారు తమ పేరు, తాము లేఖ వ్రాస్తున్న భాష పేరు తమ లేఖలో పైన కుడి వేపు పైపున రోమన్ లేదా దేవనాగరి లిపిలో వ్రాయాలి. మీరు వ్రాయవలసినది వ్యాసంకాదని, వ్రాస్తున్నది లేఖ అని గుర్తించండి.

ఎంట్రీలు స్వీకరించేందుకు ఆఖరు ఆఖరు తేది జూన్ 15, 1978

బహుమతులు: మొదట బహుమతి రు. 500/—
రెండవ బహుమతి రు. 400/—
మూడవ బహుమతి రు. 300/—
ప్రతి భాషలో ఒక కన్సోలేషన్ బహుమతి రు. 100.

అత్యుత్తమ ఎంట్రీని స్విట్జర్లాండ్‌లో బర్న్‌లో ఉన్న యూనివర్శిల్ పోస్టల్ యూనియన్‌కు పంపుతారు. ఇతర దేశాలనుండి వచ్చిన అత్యుత్తమమయిన వాటిని నిర్ణయిస్తారు. దీని పోటీ కెట్టి యునెస్కో నామినీలు అత్యుత్తమమయిన వాటిని నిర్ణయిస్తారు. యు.పి.యు. వారి జన్మదిన 'యూనియన్ పోస్టల్'లో ఈ లేఖలో అత్యుత్తమంగా పరిగణించిన నమూనాంటిని ప్రచురిస్తారు.

వ్యాయ నిర్ణేతల సంఘం వారిది ఆఖరి తీర్మానం.

బహుమతి విజేతలకు వెలియు పిస్తారు.

ఎంట్రీలను వీరికి పంపండి— 'డైరెక్టర్ (సి.పి. & పి.ఆర్.), పోస్ట్ & టెలిగ్రాఫ్ బోర్డు, పార్లమెంట్ స్ట్రీట్, న్యూఢిల్లీ—110001.

తంతి - తపాలా శాఖ

davp 78/64

విజయవాడలో సిటీబస్ ప్రమాదం: ఒకరి మృతి

విజయవాడ, మే 23: విజయవాడలో నిన్న ఉదయం పి. ప్రభాకరరావు [30] అనే యువకుడు పిలారులోద్దు తోటరామపురం వద్ద సిటీబస్సు దిగుతూ, క్రిందపడి తీవ్రంగా గాయాలకు లోనై ఆసుపత్రిలో చేర్చిన అంతరం అనుమానం పోసాడు.

ఈ యువకుడు మిలేరియా డిపార్టుమెంట్‌లో పని చేస్తూంటాడని, నిన్న ఉదయం స్వగ్రామమైన పుంటుపాలు నుండి వచ్చి బస్సుస్టాండ్‌వద్ద భార్య,పిల్లలనుదిగ్చాక్కిందరి తాను సిటీబస్సులో ఎక్కి,పిలారామపురం వద్ద దిగుతూ ఈ ప్రమాదానికి లోనైనాడని చెప్పబడుతోంది.

పోలీసులు బస్సును స్వాధీనం చేసుకొని డ్రయివరు, కండక్టరు, సూపర్‌వైజర్లను అదుపులోనికి తీసుకున్నారు.

యువకుని ఆత్మహత్య

గవర్నరుపేటలోని ఒక లాడ్జిలో 40 ఏళ్ల వ్యక్తి మృతదేహం కనుగొనబడింది. పి. పాల్ అప్పారావు అనే ఈ వ్యక్తి ఇమ్మంకు చెందినవాడని, ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని భావిస్తున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పటమటలో ఒక ఇల్లు దగ్ధం

విజయవాడ, మే 23: నిన్న రాత్రి 8 గంటలకు పటమటలో ఒక ఇల్లు పరుగు రామ్మప్రీతి అయినది. ఇ యిటిలో అద్దె కుటుంబాల వారు కాపురం ఉంటున్నారు. రు. 5 వేల మేరకు ఆస్తి నష్టం జరిగింది. డి. ఎస్. ఐ. శ్రీ రవూఫ్‌ఖాన్ పర్యవేక్షణలో శ్రీ కాయితాబాబు తమ బృందంతో వెళ్లి మంట ఆర్పివేశారు.

చిన ఓగిరాలలో

చినఓగిరాల గ్రామంలో కొన్ని గడ్డి కాములు, పశువులకొట్టాలు అగ్ని ప్రమాదానికి లోనైనట్లు వార్తామానంరాగా ఇక్కడి నుంచి అగ్ని మాపక శకటాలు వెళ్లాయి.

బండితో లారీ ఢీ

ఇక్కడకు సమీపంలోని గొల్లపూడి వద్ద హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న లారీ రెండెడ్ల బండితో ఢీకొనగా, ఎడ్లు రెండూ చనిపోయాయి. బండిలో వెళ్లే ఒక వ్యక్తి ఒక బాలిక గాయపడినట్లు తెలిసింది.

చిత్తూరుజిల్లాలో ఆరుసూత్రాల కార్యక్రమం

చిత్తూరు, మే 23: బడుగు ప్రజానీకి కాలంలో ఆరు సూత్రాల కార్యక్రమం క్రింద చిత్తూరు జిల్లాకు కేటాయించిన రు.5.7 కోట్లలో ఈ సంవత్సరానికి రు. 4.03 కోట్లు ఖర్చు చేసినట్లు జిల్లా కలెక్టరు శ్రీ డి. రామకృష్ణయ్య తెలిపారు.

ఈ పథకం గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సౌకర్యం కల్పించటానికి 81 గొట్టం బావులను త్రవ్వించినట్లు, వీటిలో 50 శాతం పైగా హరిజన వాడలలో ఉన్నట్లు అయన చెప్పారు. గ్రామాల అవసరాలు బట్టి 484 బహిరంగ బావులను, నత్యవేడు పుంగనూరు, తిరువానూరు గ్రామాలలో నీటి సరఫరా టాంకులను ఏర్పాటుచేసినట్లు అయన వివరించారు. ఆవలకొండ వద్ద 33—11 కిలోవాట్ల సబ్‌స్టేషన్‌ను నిర్మించినట్లు, నమ్మారు వద్ద మరొక సబ్‌స్టేషన్ నిర్మాణం జరుగుతున్నట్లు అయన చెప్పారు. ఈ పథకం క్రింద పిచ్చాటూరు వద్ద పేల శీతలీకరణ కేంద్రాన్ని, ఏర్పాటు చేశామన్నారు. శ్రీకాళహస్తి వద్ద పేల శీతలీకరణ కేంద్రనిర్మాణం జరుగుతుందన్నారు. (స్వ. వి)

ఈ నెలాఖరులోగా రాష్ట్రంలో చెక్‌పోస్టుల రద్దు

—మంత్రి ప్రసాదరావు వెల్లడి

ఆమదాలవలస, మే 23: ఇచ్ఛాపురానికు గల మైళ్ల దూరములో ఈ నెల 16వ అంబాజీ పేటలో మార్కెటుకమిటి పదవ్వు జరిగినది. పదవ్వులో కోపసీమలోని వాళ్ళ తాలూకా ధైర్యమును, పట్టుదల పోరాటైనారు. సభకు మంత్రి శ్రీ మాజా శ్రీమన్ను ప్రసాదరావు అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ ప్రసాదరావు మాట్లాడుతూ మే నెల ఆఖరులోగా రాష్ట్రములోని చెక్ పోస్టులు రద్దు చేయడం జరుగుతుందని ఉత్పత్తిదారులు, వ్యాపారస్తులు మామూ ప్రజలకు అనుగుణంగా చట్టాలుగాని—శాసనాల్లోగాని ఉన్నలోపాలను సవరించి తగు మార్పులు చేయడానికి ప్రభుత్వం మెనకాడదని హామీ యిచ్చారు.

చట్టాన్ని అమలు చేయడంలో అధికారులు బాధ్యత కలిగి ఉండటానికి ప్రజలు కూడా బాధ్యత వహించి తోడ్పడాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

అంబాజీపేట అగ్రికల్చరల్ మార్కెటు కమిటి చైర్మన్ శ్రీ పేరి కామేశ్వరరావు మంత్రికి, ఇతర పెద్దలకు స్వాగతం పలికారు.

మాజీ శాసనసభ్యుడు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు ప్రసంగిస్తూ గ్రామీణ ప్రజలకు మార్కెటింగు వ్యవస్థ యొక్క ప్రాధాన్యత వివరించారు.

కోపసీమ కొబ్బరి పర్యటకుల సంఘ అధ్యక్షులు శ్రీ కె. సూర్యప్రకాశరావు మంత్రికి వినతిపత్రం సమర్పించారు. కొబ్బరికాయల దాణా పర్యటకుల తరపున న్యాయవాది శ్రీ కాశీ అయ్యప్పశర్మ, కె. వాగేశ్వరరావుగార్లు వ్యాసరచనలు పెన్సు రూపేణ ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తెచ్చారు.

మంత్రి శ్రీ ప్రసాదరావు జాన్ వెలలో కోపసీమలో అమలాపురంలోగాని, రావులపాలెంలోగాని కోకోనట్ కాంప్లెక్సు (పోలీ టెక్నిక్) కాలేజీ ఏర్పాటుకాగల అవకాశములు మెండుగా యున్నవనియుఅందునిమిత్తం పది ఎకరముల భూమి, అరులక్షల లోపు ఖర్చుడానికి ఎవరు సిద్ధంగా యున్నా ఆ స్థలములో వెంకోర్పాట జరుగునని దానికి ప్రజలే ముందుకువచ్చి తోడ్పడవలసినదిగా సూచించారు.

అమలాపురంలో మార్కెటింగు పబ్లియార్డ్ గోడవున్ను నిర్మాణము చేబట్టబడునని మంత్రి హామీ ఇచ్చారు.

పశ్చిమ గోదావరి జిల్లా మార్కెటు కమిటిల ఉద్యోగుల పంగ అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రరావు మంత్రికి మెమొరాండం సమర్పించారు.

పదవ్వుకు కోపసీమలోని ముమ్మిడివరం చైర్మన్ శ్రీ పల్లలక్ష్మణ్, గవ్వల మార్యనారాయణ, వ్యాపారస్తులు, కమిటి సభ్యులు, అగ్రికల్చరల్ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఆర్. ఎస్. మోహన్, డిప్యూటి డైరెక్టరు శ్రీ వి. సారెడ్డి, అమలాపురం సమితి వైస్ చైర్మన్ శ్రీ డి. వరప్రసాదరాజు ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీ పేరి కామేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

ఆదిలాబాదులో సబ్ ట్రెజరీ ఆఫీసు ప్రారంభం

ఆదిలాబాదు, మే 23: పించన్‌దారులు కముందు బ్యాంకు ద్వారానా, తపాలా కార్యాలయాల ద్వారానా తమతమ పింఛనులను పొంద వచ్చునని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీలు, శ్రీ ఎం. అరుణాచలం ఇటీవల ఇక్కడ సబ్ ట్రెజరీ కార్యాలయానికిప్రారంభోత్సవం చేస్తూ వెల్లడి చేశారు. ట్రెజరీ శాఖలో వారి వారసులు పనిచేయని ఆయన చెప్పారు.

తెలంగాణా సర్వే భూసంస్కరణ ఉద్యోగుల యూనియన్ కార్యవర్గం

హైదరాబాదు, మే 23: తెలంగాణా సర్వే, భూసంస్కరణ ఉద్యోగుల యూనియన్ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈనిగువవారు 1978—80 సంవత్సరాల కార్యవర్గానికి ఎన్నికయినారు.

అధ్యక్షుడు—శ్రీ జి. సత్యనారాయణ, సహాయ అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ హనుమాచారి, శ్రీ కె. రంగోపాల్ రావు, కార్యదర్శి—శ్రీ మహమ్మద్ జాఫర్ హుస్సేన్, సంయుక్త కార్యదర్శులు శ్రీ ఉమారావు, శ్రీ ఎం. హనుమయ్య వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ ఎం. డి. సరాపుద్దీన్ సిద్దికి, ప్రచార కార్యదర్శి శ్రీ బి. లజరస్ దాస్, కోశాధికారి—శ్రీ ఎం. ఆర్. సింహాద్రి సభ్యులు శ్రీయుతులు జి. కె. నరసింహారావు, పి. వి. జి. రెడ్డి, జి. పాండురంగం, జి. సత్యనారాయణ సయ్యద్ షహీద్ అలీ, చంద్రిక ప్రసాద్ దూబే, బాబాజీ సింగ్.

దక్షిణ బొలీవియాలో అమెరికా జనరల్‌గా ఉన్న శ్రీ వాల్టర్ డబ్ల్యూ మెక్‌కాస్కీల్, పదిరాసులో ఒక ప్రభుత్వకళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న శ్రీ సుందరరామలింగంకు డెబ్బురీ చేరుగడిజూరం బహూకరించారు. టేబ్లాస్‌లోని దిల్లాన్‌కు చెందిన జేక్‌కార్పొరేషన్ తీసిన విరాళంగా ఇచ్చింది. శ్రీ రామలింగంతోపాటు, సహోద్యోగులు కూడా ఇలాంటి గడియారం లభించింది.

పి. జి. మెడికల్ కోర్సు ప్రవేశ పరీక్షలు 2వ సారి వాయిదా

కర్నూలు, మే 23: పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులకు ఇక్కడ 20 వ తేదీ నుండ జరిగే ప్రవేశ పరీక్షలు అకస్మాత్తుగా వాయిదా వేయడంపట్ల దూర ప్రదేశాల నుండ వచ్చిన విద్యార్థులు నిరాశాపూరితులయ్యారు. ఈ విద్యార్థులలకి చండఘడ్ నుండ వచ్చిన వారు కూడా ఉన్నారు.

కోర్టువారు ఇచ్చిన ఆదేశాలవల్ల ఈ పరీక్షలు వాయిదా వేయడం జరిగింది.ఈవిధంగా వాయిదా వేయడం ఇది రెండోసారి. అభ్యర్థులకు ముందుగా తెలియజపరచకుండా వైద్య శాఖాధికార్యాలయం, డైరెక్టరు కార్యదర్శితో సహా 16, 17 తేదీలలో తిరుపతిలో సెమినారుకు వెళ్ళి కూర్చున్నారని తెలిసింది.

కాకినాడలోని పరిస్థితి గురించి మా విలేకరి ఇలా తెలియజేస్తున్నారు.

పరీక్షల కోసం దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన వైద్యులకు దీనివల్ల ఎంతో అశాభంగం కలిగింది. ఈ పరీక్షలు ఏప్రిల్ 30వ జరుగుతాయని మొదట ప్రకటించారు.

అయితే అయిదు రోజులకు ముందు ఈ పరీక్షలను సెప్టెంబర్—అక్టోబర్ వాటికి వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.దూరప్రాంతాలలో పనిచేస్తున్నవైద్యులు అప్పటికే బయల్దేరిరావడంవల్లను, విజ్ఞప్తుల వల్లను మే 20వ పరీక్షలు జరుగుతాయని ప్రభుత్వం ప్రకటించింది. మే 18 నాటికల్లా ఆయా కేంద్రాలలో హాలు టిక్కెట్లు తీసుకోవలసిందిగా అభ్యర్థులకు కోరడం జరిగింది. హాలు టిక్కెట్లకు కూడా ఈ పరీక్షలు ప్రాంతీయ కేంద్రాలలో సెప్టెంబర్, అక్టోబర్‌లలో పరీక్షలను జరపాలని ప్రభుత్వం మొదట భావించింది. మే 20 పరీక్షలకు హాలు టిక్కెట్లకు అనుమతించక పోవచ్చునని ప్రభుత్వం తెలియజేసింది. అయితే ఈ మధ్యనే మే 20 పరీక్షలకు హాలు టిక్కెట్లకు అనుమతియిస్తూ ఉత్తర్వు చేసింది. కాని పరీక్షలకు సిద్ధం కావడానికి తమకు వ్యవధి సరిపోదంటూ హాలు టిక్కెట్లు కోర్టుకు వెళ్లిస్తే తేవడంతో పరీక్షలు మళ్లీ వాయిదా పడ్డాయి, కాకినాడ, విశాఖ వైద్యకళాశాలల్లో చదివినవారు ఢిల్లీ, బొంబాయిలలో పనిచేస్తున్నప్పటికీ ప్రవేశ పరీక్షల కోసం విశాఖకు రావలసి ఉంది. కొంతమంది తమ పిల్లలతో వచ్చారు. చాలామంది అభ్యర్థులు హాలు టిక్కెట్లు తీసుకొన్నారు. ఎంతో వ్యయ ప్రయాసలతో వచ్చినవారందరూ నిరాశ నిస్పృహలతో తమ తమ ఉద్యోగ స్థలాలకు తిరిగి వెళ్లవలసి వచ్చింది. ఈసారి అయినా వాయిదా పడకుండా ప్రవేశ పరీక్షలు జరుగుతాయని వారు అనుకున్నారు.

వైద్యశాఖ మంత్రి లేదా కార్యదర్శి ఈ వ్యవహారాన్ని స్వయంగా పరిశీలించాలని, డైరెక్టరేట్ లేదా అధికారుల యిష్టా యిష్టాలకు వదిలి వేయరాదని వారు కోరుతున్నారు.

—ఆం—

వడదెబ్బకు కారు డ్రయివర్ మృతి

ఒంగోలు, మే 23: పశ్చిమబెంగాలులో హిందూస్థాన్ మోటార్స్ సంస్థ కార్లను తిరువెంగళంతిమకొని వెడుతున్న డ్రయివర్లో తివారీలాల్ అనే డ్రయివరుకు నిన్న మేడ్‌మెట్ట వద్ద వడదెబ్బ తగిలింది. అతడిని ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. కాని అక్కడ అతడు మరణించాడు. తివారీలాల్ వయస్సు 55 సంవత్సరాలు. (స్వ.వి.)

జిలా కలెక్టరుచే రుద్రారంలో గ్రామదర్శిని

కరీంనగరు, మే 23: ఇటీవల రుద్రారం గ్రామంలో 27 మందికి 600 గొర్రెలను జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. వీరపాండియన్ పంచిపెట్టారు. ఈ పథకానికి రు. 83,700 వ్యయంగా వస్తాయి. రైతుల లబ్ధిదారు వంద్ద రు. 21,500 పట్టిడి అవుతుంది.

పకటన

త్వరిత కాలములో, భక్తులకు దేవతా పూజా విధానమును ప్రతి రోజూ సాయంకాలము గం. 5—30 నుండి 6—30వరకు పునితమైనగా నేర్పుటకు తగు ఏర్పాటు చేయుచున్నాము. ఇందు నిమిత్తము "సర్వ దేవతా పూజా విధానము" అను ఒక పుస్తకము (వెల రూ. 1—00) కూడా ప్రచురించబడినది.

పూజా విధానమును నేర్చుకొను వారు తేది 31—5—1978 లోగా, ఈ క్రింది సంతకము చేసినవారిని కలుసుకుని రిజిస్టరులో తమ పేరును నమోదు చేయించుకొని, తరగతులు ప్రారంభమవు తేదీ, స్థలము, వగైరాలు తెలుసుకొనవచ్చును.

పి. ఆనందరావు మొదలియారు,
జాయింటు కమీషనరు (ఎస్)
ఎండోమెంట్సు డిపార్టుమెంటు.
తిలకిరోడ్, హైదరాబాద్—1.
ది. 20—5—1978.

గుంతకల్లు మునిసిపాలిటీ - టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన వర్క్సును సప్లయి చేయుటకుగాను మునిసిపాలిటీ కమీషనరుగారికి 17.6.78 తేది శనివారం సాయంత్రం 4 గంటల వరకు టెండర్లు స్వీకరించబడి, పాల్గొనిన టెండరుదార్ల సమక్షమున అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్లు అదనపు వివరములు 31.5.78 నుండి 12.6.78 వరకు మునిసిపాలిటీ ఇంజనీరు ఆఫీసునుండి పొందవచ్చును.

వ. నెం.	వర్క్సు చేయవలసిన వర్క్సు	ఎస్టిమేటు మొత్తము	ధరావతు సొమ్ము	టెండరు షెడ్యూలు అరీదు	సప్లయి చేయవలసిన కాలము
1.	ఆఫీసునకు కావలసిన స్టీలు వర్క్సు చరు.	రు. 15,000	రు. 375	రు. 15.30	30 రోజులు
2.	పాఠశాలలకు కావలసిన బెంకు వర్క్సు చరు	35,000	875	15.30	30 రోజులు

గుంతకల్లు
19.5.78

కె. వి కటారెడ్డి,
కమీషనరు అండ్ ఫైనల్ ఆఫీసరు

భారత ఆహార సంస్థ

రీజనల్ ఆఫీసు: 10—2—2, పి.సి. గార్డ్స్, హైదరాబాద్—500004.

టెండరు E 25(24) 78—Cont: H and T కాంట్రాక్టర్ల నియామకం

1—7—78 నుండిగాని లేక తరువాత నిర్ణయించబడు తేదీనుండిగాని అమలులోకి వచ్చు 2సంవత్సరముల కాలము ఈ క్రింది ఫుడ్ కార్పొరేషన్ గోదాముల్లో హెచ్ & టి కాంట్రాక్టర్ల నియామకమునకు సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

గోదాము నెం.	ధరావతు సొమ్ము (ఇ. ఎమ్. డి.)	సెక్యూరిటీ డిపాజిట్.
1. మహబూబ్ నగర్ (2,500 ఎమ్. టి.)	రు. 2,500	రు. 13,000
2. జమ్మికుంట (2,500 ఎమ్. టి.)	2,000	10,000

ప్రతిఒక్క గోదామునకు టెండరు ఫారములు (వారుపుటకు వీలులేని) ను రు. 15—66 (వాపసు యివ్వబడని) చెల్లించి 9—6—78 వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు, 12—6—78న మధ్యాహ్నం 1 గంట వరకు అన్ని పనిదినాలు రోజులయందును పై అడ్రసుపై శ్రీ రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన

వైద్యసంఘం పలక్ సుమా శాఖ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మే 23:

భారతీయ వైద్య సంఘం అధ్యక్షులు డా. కె. వి. ఆర్. శర్మ భారతీయ వైద్య సంఘం 67వ ఫలక్ సుమా శాఖను రాజకుమారీ అనుపత్రిలో బుధవారం వారు తెరిచారు. ఈ శాఖకు ప్రారంభోత్సవం చేస్తూ డా. శర్మ 6వ తరగతి విద్యార్థులకు 3 నెలల శిక్షణ ఇచ్చి చిన్నవ్యాధులకు చికిత్సకు పంపే కేంద్ర ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. 4 ఏళ్ళలో ఇందుకోసం రూ. 580 కోట్లు వృథా చెయ్యటం పనికి రాదన్నారు. ఎందుకల్లనంటే ప్రభుత్వ ఉపాధి పొందుతున్న 3200 మంది ఉపాధి కల్పనా కేంద్రాల్లో పేరు నమోదు చేసుకుని ఉన్నారని, వారి సేవలను ప్రభుత్వం ఉపయోగించుకోవలిందుకుగా, అమెరికా, ఇంగ్లండు, ఇరాన్ మొదలగు దేశాలకు వళ్ళి పోతున్నారని, ప్రభుత్వం వారి సేవలను వినియోగించుకోవలెనన్నారు

డా. ఎస్. రామచంద్రరావు, డా. ఎస్.

(3 వ కాలం చూడుడు)

విజయవాడ భాస్కరరావుపేటలో మే 22 న జరిగిన తిక్కలాకులదొడ్డుమున ప్రళయాగ్నికి ప్రచండ మారుతం తోడై వెయ్యికన్నా గూరిళ్ళు, అరు కలప డిపోలు భస్మీపటలమయ్యాయి. రెండు మూడు మైళ్ళ దూరంలో ఉన్నవారికికూడా మంటలు, సెగ కనిపించాయి.

బాసర సరస్వతీ క్షేత్రం ఉద్ధరణ: నిధులకై విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 23: బాసర జ్ఞాన సరస్వతి క్షేత్ర జీర్ణోద్ధరణ కార్యక్రమం భారీ నిధి పోరుడ్డల శాఖామంత్రి శ్రీ జి. వి. మూడుకరావు ఆధ్యక్షతను చురుకుగా కొనసాగుతుందని ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

శ్రీ సుధాకరరావును బస రక్షిత జీర్ణోద్ధరణ సంఘ అధ్యక్షులుగా కార్యక్రమాన్ని నిరసించాలని బాసర ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ గడన్న అధ్యక్షతను సమావేశాన్ని తీర్మానించారు. వ్యాసమహర్షి ప్రతిష్ఠించబడిన ఈ సరస్వతి క్షేత్రఉద్ధరణకు ఇంతవరకు రు. 2 లక్షలు ఖర్చు పెట్టగా, ప్రకారాది కార్యక్రమాలను పూర్తి చేశారని, దేవాలయ పునర్నిర్మాణానికి మూడేళ్ళ క్రితం రు. 12 లక్షలు అంచనా వేశారని శ్రీ సుధాకరరావు ఒప్పారు. కనీసం రు. 25 లక్షలయినా కార్యక్రమానికి అవసరమన్నారు. జీర్ణోద్ధరణ సంఘంలో ఎక్సైజ్ మంత్రి శ్రీ రంగారెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ గడన్న, బాసర న్యాయవాది శ్రీ రమారావు, శ్రీ కొత్త శంకరయ్య ప్రభృతులు ఉన్నారని, ఈ సంఘం మొదట సమావేశం జూన్‌లో ముఖ్యమంత్రి, దేవాదాయమంత్రి బాసర వచ్చినప్పుడు జరుగుతుందనీ అయిన ఒప్పారు.

మన దేశంలో సరస్వతీ క్షేత్రాలు తక్కువగా ఉన్నవనీ, శృంగేరీ శారద పీఠాన్ని బాసర సరస్వతియే ప్రధానమైనదనీ అయినవున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలసహకరించి విరాళాలు ఇవ్వవలసిందిగా అయిన విజ్ఞప్తి చేశారు.

ఎట్టకేలకు బస్సు సౌకర్యం!

విజయవాడ, మే 23 ఆంధ్ర ప్రాంతంలోని వాలగుజిల్లాలకుచెందిన 58 గ్రామాలకు మంగళవారం ఎంచి బస్సు ప్రయాణ సవుకర్యంలభించగలదు. ఆర్.టి.సి. వారు ఈ బస్సులనుపడుపుతారు. ఈ గ్రామాలకు ఇంతవరకు బస్సుసవుకర్యంలేదు.

ఈ నెల మొదటివారంలో రాష్ట్రం మొత్తంమీద ఆర్.టి.సి. 117 గ్రామాలకు ఈ సవుకర్యం విస్తరించబడిందని రీజినల్ మేనేజరు శ్రీ ఎం.సి. రవిబాబ్యు తెలియజేసారు. ఇప్పుడు గుంటూరు, పశ్చిమ గోదావరి క్రిష్ణా ప్రకాశం జిల్లాలలోని 58 గ్రామాలకు నేటి నుంచి ఈ సవుకర్యం విస్తరిస్తున్నట్లు చెప్పారు.

(1వ కాలం తరువాయి)

చంద్రమవులి, డా. ఎస్. మన్నాన మాట్లాడేరు.

ఫలక్ నామా శాఖ అధ్యక్షులు డా. మన్నానీ సభకు అధ్యక్షత వహిస్తూ ప్రభుత్వ విధానాలను రూపొందించటంలో భారత వైద్య సంఘాన్ని సంప్రదించటం అవసరం అన్నారు. డా. అహ్మదు తహ ఉల్లాశాఖ కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

ఓదిపాడులో ఘోరఅగ్నిప్రమాదం 70 ఇళ్లు దగ్ధం: రు.2లక్షల ఆస్తినష్టం

వరసన్నపేట, మే 23 : శ్రీకాకుళం జిల్లా వరసన్నపేట తాలూకా ఓదిపాడు గ్రామంలో 19వ తేదీన ఘోర అగ్ని ప్రమాదం సంభవించి సుమారు 70 ఇండ్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో జనస్థానం ఏమీ లేదు కాని ఒక ఎద్దు, ఒక గేదె చనిపోయినవి. విత్తనములు, ధాన్యము, చోడి మొదలయిన ఆహార దినుసులు, కొంత నగదు, బంగారం కూడా కాలిపోయినవని. నష్టము సుమారు 2 లక్షల రూపాయల మేరకు ఉండవచ్చునని తెలుస్తోంది. వరసన్నపేట తహసీల్దారు శ్రీ ఎస్. వి. రమణమూర్తి తమ సిబ్బందితో ఆ గ్రామం వెళ్లి, బాధితులకు బియ్యం యితర ఆహారపదార్థాలు సరఫరాకు ఏర్పాట్లు చేశారు.

వరసన్నపేట బి. డి. ఒ. శ్రీ ఆర్. కేశవరావు, శాసనసభ్యులు శ్రీ వూ. సీతారాములు ఆ గ్రామం సందర్శించి బాధితులకు సహాయానికి ఏర్పాట్లు చేశారు.

ఇదే తాలూకా జలుమూరు గ్రామంలో 18వ మైలు పారిజన ఇండ్లు తగులబడి పోయాయి.

పెనుమదం గ్రామంలో పెద్ద అగ్నిప్రమాదం

వరసాపురం, మే 23 : వరసాపురం తాలూకా పెనుమదం గ్రామ శివార్లు అప్పెర్వు హరిజన వాడలో 19వ తేదీన అగ్ని ప్రమాదం సంభవించి సుమారు కుటుంబాలు నిరాశ్రయులైనారు. రెండు పెంకుటిళ్లతో సహా పూరి పాకలు, గడ్డి వాములు ఆహుతి అయ్యాయి.

పాలకొల్లు నుండి రెండు అగ్నిమాపక దళాలు వచ్చి మంటలను ఆర్పివేశాయి.

పాలకొల్లు శాసనసభ్యుడు శ్రీ వర్ధిపిడి సత్యనారాయణ, ఆర్. డి. ఒ. శ్రీ పి. వి. భాస్కరరావు, తహసీలుదారు శ్రీ బి. హెచ్. సత్యనారాయణ నిరాశ్రయులకు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాలకొల్లు రైసు మిల్లు అసోసియేషన్ 4 బస్తాల బియ్యం, డాంబరు అప్ కాయర్సు కాయగూరలు వెంటనే పంపి నిరాశ్రయులను ఆదుకున్నారు.

వర్షము కొద్దోయిన సమారు కుటుంబాలకు శాసనసభ్యులు వస్త్రాలు దుప్పట్లు పంపకాల్లు అయిన్న క్లబ్ సహాయం చేస్తోంది.

నిరాశ్రయులైన ప్రతి కుటుంబానికి రు. 150లు ఆర్థిక సహాయం ఆర్. డి. ఒ. శ్రీ భాస్కరరావు ప్రకటించారు.

కురిచేడులో అగ్నిప్రమాదం

ఒంగోలు, మే 23 : ఒంగోలు పట్టణంలో గత వాలుగు రోజులుగా పడగాడ్పులు వీస్తున్నాయి. ఈ జిల్లాలోని కురిచేడు గ్రామంలో మొన్న సంభవించిన అగ్నిప్రమాదంలో వాలుగు గడ్డివాడ్లు పరకు రాబ్రతీలి అయినవాయి. వీటి విలువ దాదాపు 50 వేలకు పైగా ఉంటుందని అనుకుంటున్నారు.

అల్లూరు గ్రామంలో హరిజనవాడకు నిప్పు అంటుకుని 35 ఇండ్లు దగ్ధమైనాయి. వాటి విలువ 45 వేలు అంచనా వేశారు.

అగ్నిబాధితులకు సహాయం

కాకినాడ, మే 23: 19వ తేదీన రేచర్ల పేటలో జరిగిన అగ్నిప్రమాదము వలన ఇల్లు కాలిపోయిన 13 మంది ఇళ్లయజమానులకు ఒక్కొక్కరికి రు. 150 లు చొప్పున, అద్దెకు ఉన్నవారికి 9 మందికి ఒక్కొక్కరికి రు. 75 లు చొప్పున జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్ మంజూరు చేసిన పైకమును స్థానిక శాసనసభ్యులు శ్రీ మల్లాడి స్వామి ద్వారా అందజేశారు. మరియు ఈ అగ్నిబాధితులకు మామిడి పట్టంలో జరిగిన అగ్ని బాధితులు ఒక్కొక్కరికి కె.జేల బియ్యం అందజేసినట్లుగా రేచర్లపేటలో మామిడిగా మామిడిపట్టంలోని అగ్ని బాధితులకు కూడా 23గురు స్వంత ఇళ్లు గలవారికి ఒక్కొక్కరి నూటఏభయి రూపాయలు, అద్దెకున్నవారికి ఒక్కొక్కరికి 75 రు. లు అందజేసినట్లుగా కాకినాడ తహసీల్దారు శ్రీ కె. వెంకటేశ్వర్లు తెలియజేశారు.

వడదెబ్బకు స్త్రీ మృతి

కాకినాడ, మే 23 : వడగాల్పుకి తట్టుకోలేకపోవుట వలన శ్రీమతి దవర్గ అక్కమ్మ వయస్సు(60) ప్రభుత్వాసుపత్రిలోచేర్చగా 20వ తేదీ తెల్లవారు ఝామున పరలోకంచేసినట్లుగా తెలియుచున్నది.

పాకిస్తాన్‌కు గోధుమ ఎగుమతిలో ఇబ్బందులు

కలకత్తా, మే 23 : పాకిస్తాన్ భారత దేశం నుండి గోధుమలను దిగుమతి చేసుకోవాలను కుంటున్నదని, కాని ఉభయదేశాల మధ్య అధికారికమైన వ్యాపార ఒప్పందమేదీ లేనందున కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ భాను ప్రతాప్ సింగ్ తెలియ జేశారు.

ఈ విషయాన్ని పరిశీలించి వలసింది విదేశాంగ మంత్రిత్వ శాఖేనని అయిన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

దేశంలో ఆహార ధాన్యాలు తృప్తికరంగా ఉన్నాయిని, అందువల్ల రేషనింగ్ పద్ధతిని కొన సాగించాల్సిన అవసరంలేదని, అయితే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రేషనింగ్‌ను ఉంచాలనుకుంటున్నాయిని, రేషనింగ్‌ను రద్దు చేయాలా, అక్కర్లేదా అనే విషయంలో నిర్ణయం తీసుకోవలసింది రాష్ట్ర ప్రభుత్వాలేనీ అయిన చెప్పారు.

అప్పు లభించును

రు. 20,000 లు అంతకుమించి, నరిమెట్టిన వడ్డీ మరియు మలిన వాయిదాలపై భవనములు, భూములు, షెడులు, పారిశ్రామిక యంత్రాలు, మిల్లులు, ఫియోటర్లు, ప్రైవేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, సోలిపిస్ బ్లాకుల హామీలపై లభించును. వ్రాయండి లేదా వేరుగా సంప్రదించండి :

Supreme Corporation
(Bankers)
Fl-5, 'Everest' 7th Floor,
nearFamousCineLaboratery
TardeeRoad,Bombay400034
Phone : 385126

సాహిత్య మాసపత్రిక భారతి
మీరు చదివారా?

ఈదిగువకేంద్రాలలో
రేపు విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం.....

విజయవాడ	....	అప్సర సినిమా హౌస్ ఎ.సి.
గుంటూరు	....	బాస్కర్ డీలక్స్
నెల్లూరు	....	కనకమహల్
విశాఖపట్నం	....	అలంకార్ థియేటర్
రాజమండ్రి	....	స్వామిటాకీస్
కాకినాడ	....	థియేటర్ పద్మప్రియ (ఎ.సి.)
తెనాలి	....	గౌరి టి
ఏలూరు	....	శ్రీ రమా మహల్
భీమవరం	....	పద్మశ్రీ పిక్చర్ పాలెస్
మచిలీపట్నం	....	శ్రీ రామకృష్ణా థియేటర్
గుడివాడ	....	బాలాజీ థియేటర్
తణుకు	....	సరేంద్ర చిత్ర మందిర్
తాడేపల్లిగూడెం	....	వెంకటామాటాకీస్
ఒంగోలు	....	తులసీరామ్ ప్యారడైజ్
విజయనగరం	....	శ్రీ కృష్ణ సినిమా
శ్రీకాకుళం	....	సూర్యమహల్
అమలాపురం	....	వెంకటరమణాపిక్చర్‌పాలెస్
★	★	★
హైదరాబాద్	....	రీగల్ (ఎ. సి.)
హైదరాబాదు	....	మదర్షిప్
హైదరాబాద్	....	శోభన
హైదరాబాద్	....	విక్రాంతి
		[శనివారం అలలు మాత్రం]
సికింద్రాబాద్	....	రాజేశ్వర్
వరంగల్	....	వనిత
ఖమ్మం	....	అంబే పిక్చర్ పాలెస్
కరీంనగర్	....	తిరందాజ్
★	★	★
తిరుపతి	....	వి. వి. మహల్
కడప	....	కృష్ణా పిక్చర్ ప్యాలెస్
కర్నూలు	....	శ్రీ రామ్ 70 ఎం.ఎం.
అనంతపూర్	....	సంగమేశ్వర్
బళ్ళారి	....	ముబారక్

దేవర భయిత
LAKSHMI PUBS
పొట్టేలు పున్నమ్మ

సర్వదేశాలతో స్నేహవారధుల నిర్మాణానికి భారత్ కృషి

విశాఖపట్నం, మే 23: అంతర్జాతీయ శాంతి, నిస్వార్థత, పరస్పర ప్రయోజనకరమైన సహకారం పాదన కృషిలో భాగంగా భారత దేశం సర్వదేశాలతో విశ్వాసం, సమానత్వం ప్రాతిపదికన్నా స్నేహవారధుల నిర్మాణానికి ప్రయత్నిస్తున్నదని భారత విదేశాంగమంత్రి శ్రీ అటల్‌బిహారీ వాజపేయి నేడు ఇక్కడ చెప్పారు.

తమ గౌరవార్థం ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి శ్రీ విల్‌బాల్డ్ పార్ ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ, ఈ అదర్శాల విషయంలోకి భారత్, ఆస్ట్రేలియా మధ్య ఎంతో సారూప్యత ఉన్నదని అయిన అన్నారు.

భారత విదేశాంగమంత్రి నేడు ఇక డకు చేరుకున్నప్పుడు అయినకు హృదయ పూర్వక పైన స్వాగతం లభించింది. ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి, సీనియర్ అధికారులు అయినకు విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

శ్రీ వాజపేయి ఇక డకు చేరుకున్న కొద్దిసేపట్లో మాన్సలర్ శ్రీ బ్రూస్ గ్రైస్కిని కలుసుకుని చర్చలు జరిపారు. ఎమర్జెన్సీ కాలంలో భారతదేశంలో ప్రజాస్వామ్య హక్కుల పునరుద్ధరణకు వారికి శ్రీ గ్రైసర నైతిక మద్దతు ఇవ్వడాన్ని భారతదేశం ఎన్నడూ మరవజాలదని అయిన విలేకరులకు చెప్పారు.

తమ పర్యటన వలన ఇరుదేశాల మధ్య సంతోషం, ఆర్థికరంగాలలో సన్నిహిత సహకారంతో విస్తృతం కాగలదని ఆశిస్తున్నట్లు అయిన అస్ట్రేలియన్ రేడియోకు ఇచ్చిన పైన స్వాగతం లభించింది. ఆస్ట్రేలియా ఇంటర్వ్యూలో విశ్వాసం వెలిబుచ్చారు.

ఫ్రెంచి గాలిగుమ్మటం దళం చర్యలు

పారిస్, మే 23 : జయిరీలో తిరుగుబాటు దారుల ఆదీనంలోగల కల్విజ్ పట్టణంలోని చిట్టచివరి స్థావరాన్ని ఫ్రెంచి గాలి గుమ్మటం దళం ధ్వంసం చేసింది. యూరోపియన్లకై అన్వేషణ ప్రారంభించింది. ఒకలోపాపు కర్మాగారాన్ని స్వాధీనం చేసుకున్నది. పట్టణంలో 158 మంది యురోపియన్లు మరణించిన వార్తను ఫ్రెంచి రక్షణశాఖ ధృవ పరచనూలేదు. కాదనినూలేదు.

రాయలసీమకు కృష్ణా మిగులు జలాల వినియోగం: పెండేకంటి

ఉభయ కాంగ్రెసుల ఐక్యత: మహారాష్ట్ర మంత్రి సూచన

బొంబాయి, మే 23: జనతాపార్టీని సమర్థంగా ఎదుర్కొనగానికి కాంగ్రెస్, ఇందిరా కాంగ్రెస్ తిరిగి ఏకం కావాలని మంత్రి శ్రీ వై. బి. చవ్హాణ్ సూచించారు.

కాంగ్రెస్ రాజకీయ సదుపాయాలో పాల్గొని తిరిగి వచ్చారు. ఈ విధంగా రెండు పార్టీలు తిరిగి ఏకం కావడానికి తాలాకాలం పట్టవచ్చునని అయిన అంగీకరించారు. చిలికవచ్చిన తరువాత వ్యక్తిగతమైన సమస్యలు, పరస్పరాటు సమస్యలు తలఎత్తాయిని అయిన అన్నారు.

ఢిల్లీ సభ తీర్మానం సమైక్యతను వ్యతిరేకించలేదని అయిన అన్నారు.

భూపరిమితమినహాయింపునకై పారిశ్రామికుల దరఖాస్తుల గడువు

హైదరాబాదు, మే 23 : పరిశ్రమలను స్థాపించ దలపిన వారికి పట్టణ భూపరిమితి చట్టంనుండి మినహాయింపు కోరుతూ దరఖాస్తులు పంపించటానికి ఈ నెలాఖరు 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు, భూ సంస్కరణల, పట్టణ భూపరిమితుల కమిషనర్ తెలిపారు.

కర్నూలు, మే 23: దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమకు న్యాయం చేకూర్చే నిమిత్తం కృష్ణానదిలోని మిగులు జలాలను వినియోగించుకోవాలని లోక్‌సభ సభ్యుడు శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య సూచించారు. మిగులు జలాల వినియోగం ద్వారా రాయలసీమలోని లక్షలాది ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం చేకూర్చాలని అయిన కోరారు.

బచావత్ సంఘం తన అవార్డులో కృష్ణా నదిలోని మిగులు నీటిని అన్ని రాష్ట్రాలవారు వినియోగించుకోవటానికి అనుమతించిందని అయిన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ మిగుల జలాలను ఈవిధంగా 2,000 సంవత్సరం వరకు అన్ని రాష్ట్రాలు వినియోగించుకోవచ్చునని అయితే అలా వినియోగించుకునే వాగుల జలాలపై ఆ యా రాష్ట్రాలకు ఎలాంటి హక్కు ఉండదని, ఆ తర్వాత అవార్డును సమీక్షించాలని బచావత్ సంఘం తన అవార్డులో పేర్కొన్న విషయాన్ని శ్రీ పెండేకంటి గుర్తు చేశారు.

ట్రిబ్యునల్ అవార్డుకు లోబడి మిగులు జలాలను రాయలసీమ ప్రయోజనం నిమిత్తం వినియోగించుకునే అవకాశం ఉందని, అందువల్ల ఈ విషయంలో ఎవరి అనుమతి పొందవలసిన అవసరంలేదని అయిన అన్నారు.

బచావత్ సంఘం అవార్డువల్ల రాయలసీమ ప్రాంతం బాగా దెబ్బ తిందని, ఇతర రాష్ట్రాలకు ప్రయోజనం కల్గిందని శ్రీ వెంకట సుబ్బయ్య అన్నారు. అవార్డును తొందరు కడప—కర్నూలు కాల్వకు తుంగభద్రనుండి 72 టి.ఎం.సి. నీరు లభిస్తుందగా ఆవార్డు వచ్చిన తర్వాత 39.8 టి. ఎం. సి. నీ మాత్రమే ఈ కాల్వకు అందుబాటు అవుతుందని అయిన తెలిపారు.

శ్రీశైలం నీటి పారుదల ప్రాజెక్టు పథకం జరుగుచేసే విషయంలో పెండింగ్‌లో ఉండగా 1.90 లక్షల ఎకరాలకు కృష్ణా జలాలను సరఫరాచేసే పరిమిత పథకాన్ని ప్రభుత్వం రూపొందిస్తున్నదని,అయితే యిందువల్ల అంతగా ప్రయోజనం ఉండదని సంబంధిత మంత్రి వాగ్దానం చేసిన మేరకు కనీసం 5 నుండి 7 లక్షల ఎకరాల వరకైనా నీటి పారుదల కల్పించాలని, యిందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని శ్రీ పెండేకంటి కోరారు.

(స్వ. వి.)

జనరల్ జియా ఆఫీసు దగ్గం

రావల్పిండి, మే 23 : పాకిస్తాన్ పైన పాలనాధికారి జనరల్ జియా ఉల్‌హక్ కార్యాలయం నిన్న రాత్రివరకు దగ్ధమైపోయిందని ఎ. పి. పి. వార్తాసంస్థ తెలియజేసింది.

పీర్‌కండియింగ్ ప్లాంటులో మంటలు చెలరేగి జనరల్ జియా కార్యాలయం మంటకి వ్యాపించాయి. అప్పుడు జనరల్ జియా కార్యాలయంలో ఉండినదీ లేనిదీ తెలియడంలేదు.

వ్యాపార చిహ్న భద్రత సూచన

మా క్లైంట్లు లార్సన్ అండ్ టూబ్రో లిమిటెడ్ పేరు లండ్ ట హవుసు. బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి—400038 పేర ఈ దిగువ ఉదహరించిన వ్యాపార చిహ్నములు రిజిస్టర్ అయి ఉన్నవి.

వ్యాపార చిహ్నము	నెంబరు	స్వరూపములు
L&T	311129	మోటారు స్టార్టరులు వాట భాగములు ఏడో తరగతి చెందినది.
L&T LK	311130	"

ఏవరైన సరియైన అధికారము లేకుండ పైన సూచించబడిన వ్యాపార చిహ్నములు కాని, వాటి సరిసమానమైన చిహ్నములుకాని దరిదాపు సమస్తరములైన చిహ్నములుకాని పైన పేర్కొనబడిన స్వరూపములపై ఉపయుక్తము కావించినచో, పై వ్యాపార చిహ్నముల నిబంధనీకరణము వలన మా క్లైంట్లకు లభ్యమైన హక్కులకు భంగము వాటిల్లును. అట్టి భంగకారులు చట్టబద్ధమైన రీత్యా దండనార్హులు కాగలరు.

డి పెనింగ్ అండ్ డి పెనింగ్
10, గవర్నమెంటు ప్లేసు ఈస్ట్,
కలకత్తా—700069.

అల్బాక్రండ,
16. మెడోస్ రోడ్,
బొంబాయి—400036.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పి. డబ్లు. డి. భవన రహదార్ల శాఖ

చిట్ టెండరు నోటీసు నెం. 2/JE/78-79 ది. 22-4-78

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు ఎల్.నం. కాంట్రాక్టువద్దతిపై సూపరింటెండింగు ఇంజనీరు పి.డబ్ల్యు.డి., ఆర్.టి.సి, కాకినాడ వారిచే సీల్డు టెండర్లు ఆంధ్రప్రదేశ్ పి.డబ్ల్యు.డి.లో నమోదుచేయబడి వనిచేయుటకు నుదహరించబడిన తరగతిచెందిన కంట్రాక్టర్లనుండి మరియు పేరుపొందిన కంపెనీలవద్దనుండి కోరబడుచున్నవి. టెండర్లు 22—6—78వ తేదీ సాయంత్రము 3—00 గం.ల వరకు తీసుకొనబడును ఆదేరోజున గం. 3—30 లకు టెండర్లు తెరువబడును.

పనుల నెంబరు	పని పేరు	తరగతి టెండరు తీసుకొనుటకు అర్హత కలిగిన కాంట్రాక్టర్లు	డిపాజిట్ టెండరు తీసుకొనుటకు అర్హత కలిగిన కాంట్రాక్టర్లు	తరగతి డిపాజిట్ మొత్తము ఇంజనీరుకు చెల్లించవలెను	టెండరు ఫారీదుఅమ్మకపు వన్నులో	పనిపూర్తి చేయు కాలము	పనికి టెండర్ పెట్టుటకు అర్హత కలిగిన కాంట్రాక్టర్లు
1.	అమలాపురం ఎదుర్కొక రోడ్డు కి.మీ 12/7లోపల్ల గొయిగా పైపుపై కంకరతో ఆస్ఫాల్టు రోడ్డు వేయుట	రూ. 12800	రూ. 3200	అమలాపురం	రూ—పై 104.—25	12 నెలలు	2వతరగతి లోపల్ల ఐదిన కంట్రాక్టర్లు

2. టెండరు పత్రములు కొరకు దరఖాస్తులను తే 12—6—78 నకు తీసుకొనబడును.
3. టెండరు షెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రెజరీలో 882 పి. డబ్ల్యు. డి. రెమిటెన్స్ III అదర్ రెమిటెన్స్ కు పైపుపూరిత చిన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కాకాకు జమచేసి చలాను రిజిస్ట్రేషను కాకాకు భద్రపత్రము నకలుతోకూడా పంపవలెను. క్రామీణ డ్రాయింగులు పోస్టులో పంపుకొని పైపుపూరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిపేర జమకట్టి జతపరచిన అమోదించబడును.
4. టెండరు పత్రములకొరకు తరఖాస్తు 12—6—78 తేదీలోగా పంపినవారికి ది14—6—78నుండి 17—6—78వరకు అధికారి పనిచేయు వేళలలో 10—30 గం.నుండి 5—00 గం.లవరకు సూపరింటెండింగు ఇంజనీరు [R&B] కాకినాడవారి ఆఫీసులో టెండరు లభ్యమగును. టెండరు పత్రములు పోస్టుద్వారా పొందగోరువారు అప్లికేషనుతోపాటు [25 × 10సెం.మి. పైన పరిమాణం స్టాంపు అంటింపి చిరునామా వ్రాసి జతపరచినచో పంపబడును. పోస్టుద్వారాపంపిన టెండరుపత్రములు ఏ కారణమువేతనైనా చేరకపోయినచో అలస్యమైనచో సూపరింటెండింగు ఇంజనీరువారికి ఎట్టి బాధ్యతలేదు. సూపరింటెండింగు ఇంజనీరుగారు కారణము తెలుపనవసరములేకయే టెండర్లు తిరస్కరించు అధికారము పొందియున్నారు.

పిట్టి పరిస్థితులలోనూ టెండరు పత్రముకొరకు జమచేసిన డిపాజిట్ వాపసుచేయబడదు.

పి. సీతారామయ్య
సూపరింటెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. ఆర్.&బి, కాకినాడ.

గంటల పంచాంగం

1978 మే 24 బుధవారం

శ్రీ శాలివాహన శకము సం. నైరాశ బహుళ విదియ ప. 11—58 తెల్లవా ఉ. 6—53, నవమి తె. 4—13, వర్జ్యం ప. 2—00 ల 3—25 కు. 1978 మే 25 గురువారం బహుళ తదియ ప. 8—30 చిత్త చవితి తె. 5—14, పూ. షా, రా. 1—43, వర్జ్యం ప. 12—49 ల 2—15 కు.

శివలెంక శంభుప్రసాద్ సంపాదకత్వంలో (1938 — 1972)

ఆంధ్రపత్రిక

బరువులేయని యెఱవరించిన పరవ యప్రియమగు నవ నవంబులకొరకు దా పొరుగిట్ట నవి పేయుటకొరకు పరాయణము పరమ ధర్మపథమాలెల్లన్ (సుభాషితము)

శ్రీశాలివాహన శకం. నైరాశ బహుళ విదియ బుధవారం

అగ్నిప్రమాదాలు

ఎండలు తీవ్రం కావటంతో అగ్నిప్రమాదాలు కూడా విస్తృతం అవుతున్నాయి. రాష్ట్రంలో అనేక ప్రదేశాలనుంచి భయంకరమయిన అగ్నిప్రమాదాల వార్తలు వస్తున్నాయి. ఏటేటా నిజయవాడ బస్సురావుపేట ప్రమాదం మరీ భయంకరంగా ఉంది. పదిహేనేళ్ల మందికివుగా జనం నిరాశ్రయులు అయినట్టూ, కొన్ని లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్టూ తెలుస్తోంది. ఇంతక్రితమే గాలివానల బీభత్సానికి గురిఅయినవారు ఇప్పుడు మంటల బాధలకి గురికావటం మరింత విషాదకరంగా ఉంది. బాధితులకి ప్రభుత్వంవారు తాత్కాలికంగా సహాయాన్ని ప్రకటించారు. ఏనుగులెంటనే కలుగచేసుకున్న అధికారులు ప్రశంసనీయులు. అయితే, సహాయ కార్యక్రమాలు ఇకముందే మొదలుపెట్టాలేమో అనిపిస్తుంది. అగ్నిప్రమాదాలని తడిగుడ్డే పరిస్థితులు కల్పించటానికి అందరూ పూనుకోవాలి. తేలికగా అంటుకునే ఇళ్ళకి దగ్గిరగా అగ్నిమాపకం ఏర్పాటులు మరింతగా ఉండాలి. విజయవాడలో చెలరేగిన మంటలవలన వస్త్రపోయినవారందరికీ రాష్ట్రంలో తక్కిన చోటులలో కూడా అగ్ని ప్రమాదాలకి గురికాకుండా ఉండటానికి ఇతరులు పాటుపడాలి ఉంటుంది. వారికి తగిన సహాయం కూడా అందించాలి.

ఎన్నికల ఫలితాలు

బిహార్‌లో జనతా ఘనవిజయం కొందరికయినా ఆశ్చర్యం కలిగించక మానదు. ఉత్తరాది రాష్ట్రాలలో శ్రీమతి గాంధీపార్టీ తుడిచిపెట్టుకుపోయిన తరువాత అమె తిరిగి పోటీలోకి దిగి కొన్ని ఎన్నికలు గెలుచుకోగలిగారు. దక్షిణాది రాష్ట్రాలలో శ్రీమతి గాంధీ కాంగ్రెసు వోడిపోవలేదు. కర్ణాటకలో తాలూకా ఎన్నికలలో అమె పార్టీ బాగా గెలవటం ఆశ్చర్యం కలిగించదు. మహారాష్ట్ర, ముగ్గురి పేరిట ఎన్నికలలో మళ్ళీ జనతాదే పయిచెయ్యిగా ఉంది. మిజోరమ్‌లో స్థానిక పక్షానికే గెలుపువచ్చింది. ఇదంతా దేశంలో అధికం అవుతున్న వైవిధ్యానికి మరొక నిదర్శనం. కాశ్మీరులో ఎప్పుడూ అఖిలభారత స్థాయి మీద కనిపించే రాజకీయపక్షాలకి విజయమయిన బలంలేదు. తమిళనాడు "జాతీయ ప్రధాన ప్రవాహం"గా పిలువబడే దానిలో లేదనే అనాలి. [అక్కడ బలంగా ఉన్న రెండు ద్రావిడ రాజకీయ పక్షాలూ స్పష్టంగా తమిళనాడు ప్రత్యేకతని చాటాయి] అస్సామ్, నాగాలాండ్ వంటి రాష్ట్రాలలోని పరిస్థితులని వర్ణించటం కష్టం. హిందీ రాష్ట్రాలనుంచే దేశాన్ని ఏలుతూ వచ్చిన కాంగ్రెసువారు వోడిపోయారు. వారి అనుచరులుగా చెలామణిఅయ్యేవారు రెండు దక్షిణాది రాష్ట్రాలలో పూర్తిగానూ, మహారాష్ట్రలో కొంతవరకు అధికారంలో ఉన్నారు ఈ దక్షిణాది రాష్ట్రాలలో అధికారంలో ఉన్నవారు పూర్తిగా జనతాదళానికి చెందినవ్యక్తి నాయకత్వానికి లోబడి ఉన్నారు. వోటు శాతాలని తీసుకుంటే దక్షిణాదివయిపు కూడా శ్రీమతి గాంధీ పార్టీకే ఏభయి శాతం కూడా రావటంలేదు. నుమారు పదినెలల క్రిందటి మొదలయిన రాజకీయ పరిణామాలుకొన్నిటికి ఫలితంగా శ్రీమతి గాంధియే తమిళనాడులో ద్రావిడ సిద్ధాంతాలని దాటేవారిని బలపరిచారు. కేంద్రంలో అధికారంలో ఉన్న జనతాకి వ్యతిరేకంగా ఆమె అనుసరించే విధానాలు లేక ఉపాయాలు తక్కిన రాష్ట్రాలలోనైనా ప్రాంతాలలో వీదురు చూడని పరిణామాలకి దారితీయవచ్చు. భాష, మతం, జాతి, ఆచారాల విషయంలో భారతదేశంలో కనిపించే వైవిధ్యం ప్రపంచంలో ఎక్కడా కనిపించదు. రాజకీయ వాదులు ఈ సంగతిని విస్మరించరాదు.

గత సంవత్సరం తెలుగు క్రీడారంగం

తెలుగువారు క్రీడారంగ పరిస్థితి అత్యున్నతంగా ఉన్నదనుట యదార్థము. దీనిని ఎవరు కాదనలేరు. తెలుగువారికి అంతర్జాతీయ పోటీలలో పాల్గొన భాగ్యము స్థానము లభించుటలేదు. అనే అసంతృప్తి అ. భా. దేశ స్థాయి క్రీడాకారులను రగాపొందించలేదను విదారము మనలో కనిపించుచున్నది. జాతీయ స్థాయిలో ఇప్పుడిప్పుడె తెలుగు బలబలికల విజయపరంపర ప్రదర్శించుచున్నారు. గత ఏడు మన బలబలికలు నెల్పు పొందిన పతకములు, వృద్ధిచెందిన మానవ రికార్డులు గర్వించ తగ్గవి అని పొందుచున మన క్రీడారంగ ప్రగతి మానవలు కనిపించుచున్నవి.

తెలుగువారి ప్రీతిపాత్రమైన అటుకబడిలో జాతీయ గ్రామీణ పోటీల బాలుర జట్టు స్వర్ణ పతకము నెల్పుకున్నది. గౌహతిలో జరిగిన జాతీయ కబడి ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ జూనియర్ జట్టు దీతీయ స్థానము పొందినది. జూనియర్ మెన్స్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ కలకత్తాలో విరహింపగా మన జట్టు క్వార్టర్ ఫైనల్సుకు వరకు జరిగినది. 1976—77 శ్రీనగర్‌లో జరిగిన ఇది జాతీయ పోటీలందు మన బాలురు విజేతలు వంతోపి ట్రాఫీ పోటీ నందు ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు క్వార్టర్ ఫైనల్సు వరకు చేర గలిగినది. కాని మన గ్రామీణ ఫుట్‌బాల్ జట్టు జాతీయ స్థాయిలో స్థానము పొందినది. మ. బెంగాలులోని శ్రీపురనగర్‌లో జరిగిన గ్రామీణ ఫుట్‌బాల్ పోటీల మన బాలురు కాంస్య పతకము స్వప్రదపరి గెల్చుకున్నది. కోయంబత్తూరులో జరిగిన నేషనల్ జూనియర్ పోటీలో కూడా మన బాలురు మంచి నైపుణ్యం కన పరచిరి.

రంజీట్రాఫీ పోటీలో హైదరాబాద్ జట్టు దక్షిణ మండల స్థాయిలో దీతీయ స్థానం పొందినది. దక్షిణ మండల జూనియర్ క్రికెట్ పోటీ విజేతలు తెలుగువారు. గులాం అహమ్మద్ ట్రాఫీ దక్షిణ మండల పోటీలో మన పోటకారుల జట్టు నెల్పుపొందినది. అల్ ఇండియా స్కూల్స్ క్రికెట్ టోర్నమెంటు కర్నూల్ సి. కె. నాయుడు ట్రాఫీ కోసం నిర్వహించగా మన జట్టు దీతీయ స్థానము పొందినది.

పంజాబ్‌లోని రాపర్‌లో జరిగిన జాతీయా జువ్వాడ్డిక పోటీలో లోపమ్ రింగ్‌పై మన టి. ఆశీర్‌రావు స్వర పతకము, కె. ప్రభాకర్ వెండ పతకం గెల్చిరి. చండిఘర్‌లో జరిగిన నేషనల్ ఛాంపియన్‌షిప్‌పన రండవసారి లోపమ్ రింగ్‌పరంగా వెండ పతకము సాధించాడు. ఈ రెండు పోటీలు గత సంవత్సరం జనవరి, ఫిబ్రవరిలో జరిగినవి. అంటే గత మన రాష్ట్ర సీనియర్ జట్టు జాతీయ స్థాయిలో బాల్మన స్థానము పొందినది.

ఢిల్లీలో జరిగిన జాతీయ గ్రామీణ బాక్సింగ్ పోటీలో మన బాలుర తృతీయ స్థానము సాధించిరి.

ఊటీ పోటీలో మన బలబలికలు ప్రశంసనీయమైన స్థానములు పొందిరి. మదరాసులో జరిగిన దక్షిణ మండల స్విమ్మింగ్ పోటీలో 100 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో 200 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో కె. ఎస్. వెంకటేష్ (17 సం.)లు బంగారు పతకం 100 మీ. ఫ్రీ స్టైల్‌లో వెండ పతకం గెలుపొందిరు. 400 మీ. ఎస్. వి. రావు వెండ, 200 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో జి. ఉమేష్ కాంస్య, 100 మీ. బ్రెస్ట్ స్ట్రోక్‌లో పాలీయాబమా కాంస్య, 100 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో యూనిస్ హుస్సేన్ బంగార, 200 మీ. బ్యాక్ స్ట్రోక్, 100 మీ. ఫ్రీస్టైల్ కాంస్య పతకములు యూనిస్ హుస్సేన్, 200 మీ. ఫ్రీస్టైల్, 100 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో 12 ఏళ్ల బాలిక కాంస్య, 50 మీ. బ్యాక్ స్ట్రోక్, 100 మీ. బ్యాక్ స్ట్రోక్, 100 మీ. 200 మీ. ఫ్రీస్టైల్‌లో 10సంవత్సరముల వయస్కుడైన ఖాన్ బంగారు పతకములు సాధించారు. తిరువేంద్రపురంలో జరిగిన జాతీయ జూనియర్ పోటీలో 200 మీ. బ్యాక్ స్ట్రోక్‌లో కె. ఎస్. వెంకటేష్ కాంస్య పతకమును గెలిచెను.

వీరూరు జాతీయ జూనియర్ కరాటేచాంపియన్‌షిప్‌లో ఆంధ్ర బాలబాలికలు జట్టు స్వర్ణ పరిగా తృతీయ స్థానమును చేరి కాంస్య పతకములు కైవసం చేసుకొనిరి.

గౌహాతిలో నిర్వహించబడిన వార్షిక మినీ బాస్కెట్ బాల్ నేషనల్స్ లో మన బాలబాలికల జట్లు కాంస్య పతకములు గెల్చినవి. ఢిల్లీలో అక్టోబరు 77లో జరిగిన తృతీయ గ్రామీణ బాస్కెట్ బాల్ పోటీలయందు తెలుగు బాలురు స్వర్ణ పతకము, బాలికలు వెండ పతక విజేతలు.

డిశంబరు 77లో కేరళలో జరిగిన దక్షిణమండలం షటిల్ బాడ్మింటన్ పోటీలయందు ఆంధ్ర బాలుర జంట సుధాకర్, రంజిత్‌రాయ్ గెల్చి సాధించిరి. పింగ్రిలో నిర్వహించబడిన 26వ జాతీయ కుస్తీ పోటీలో మన నందీయాదవ్ 36 కె. జి. విభాగములో తృతీయ స్థానము పొందిరి.

ఒడిస్సీ అటలో మన భూపతి జాతీయ స్థానములో నాల్గవ స్థానం పొందినటయే గాక ప్రస్తుతం అదివరి కాలో ఉపకార దేశనము పొంది ఉన్నత విద్యతోపాటు పోటీలయందు పాల్గొనుచున్నాడు. విజయవాడ వర్తమానాన ఒడిస్సీ క్రీడాకారునిగా గుర్తింపు గలదు. వాలీబాల్ ఆటలో మనవారు ప్రశంసనీయమయిన పొందుచున్నారు. గ్రామీణ జాతీయ పోటీలలో మన బాలుర జట్టు ప్రథమస్థానము, బాలికల జట్టు నాల్గవ స్థానము పొందినవి.

బాల్ బాడ్మింటన్‌లో హైదరాబాద్ బాలురు రెండవ స్థానము, బాలికలు తృతీయస్థానము 22వ జూనియర్ చాంపియన్‌షిప్‌లో సాధించగా ఆంధ్ర బాలుర జట్టు జాతీయ విజేతలు. జాతీయ పురుషుల పోటీలయందు హైదరాబాద్ రన్నర్పు, స్త్రీలు నాల్గవ స్థానము పొందిరి.

ఎథిలిటిక్స్‌లో ఆంధ్ర బాలబాలికలు మూడున రికార్డులు అనేకం క్రిందటి సంవత్సరం నెలకొల్పిరి. ఆంజనేయులు వాయుదు (100 మీ. హార్డిల్స్), డి. రాజారావు (పోల్ వాల్ట్), ఎం. ప్రభాకరరావు (1500 మీ.) రూపాలు(400మీ.,800 మీ-1500 మీ) క్రొత్త రికార్డుల సృష్టికర్తలు జాతీయ గ్రామీణ ఎథెలిటిక్ పోటీయందు కె. శంకరరావు (గుంటూరు) 100 మీ. వండి, 200 మీ. వండి, కె. సుగుణ (గుంటూరు) 800 మీ. కాంస్య, విజయలక్ష్మి (గుంటూరు) హైజంప్ వండి, ఇందిరా అపేక్షత (తూ. గో.) పిట్‌పుట్ వండి, రెబెక్కాటర్కీ (కృష్ణ) పిట్‌పుట్ వండి, రెబెక్కాటర్కీ కృష్ణ పిట్‌పుట్ కాంస్య, రిలే జట్టు 4×400 మీ. కాంస్య పతకములు గెలిచారు.

ఆంధ్రప్రదేశ్‌స్పోర్ట్స్ కౌన్సిల్ రాష్ట్రములో అతి తక్కువ నిధులతో క్రీడాభివృద్ధికి చేయబడుచున్న కృషి ప్రశంసనీయమయినది. కాని రాష్ట్ర క్రీడాసంఘాలకి ఎంత సేవ తమవి కార్యక్రమములు గ్రామీణ పోటీలు నిర్వహించుట, పాల్గొనుటయందు వత్రాత్రమే గాక పాఠశాలలయందు పవిత్రమయిన క్రమశిక్షణ, విద్యాబోధన, పిల్లలకు అలవరుచుటకు అసక్తి కలిగించుటలో కూడా కృషి నల్పిన బాగుండును. రాష్ట్ర క్రీడాసంఘాలకి వివిధ ప్రాంతాలలో అసక్తి కలిగిన క్రీడలయందు యువకులను శిక్షణకై కోచింగు హైదరాబాద్ స్టేడియంలో గాక గ్రామీణ, పట్టణ ప్రాంతములకు పంపవలెను.

ప్రభుత్వం యువతరంలో ఆరోగ్యం కొరకు వ్యాయామమను అను సిద్ధాంతముకై విద్యావిధానములో భాగంగా వ్యాయామ విద్య బోధనకు కృషి నల్పాలి. పతకములు గెల్చుటకే మన కృషి అంతా అనేదానితోపాటు ఆరోగ్యమే మహాభాగ్యము అనే మూల సిద్ధాంతమున వ్యాయామ విద్య, క్రీడల ప్రోత్సహము యివ్వాలి. ప్రభుత్వం చేయు కృషికి స్థానిక దాతల సహకారముండాలి.

-ముకరమ్.



కడప

ఇనుకపల్లిలో ఇటీవల జరిగిన లగ్న ప్రమాదంలో అన్నము కోల్పోయిన 80 మందికి రు 150 చొప్పున ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గోపరాజుపల్లిలో 58 మందికి రు. 150 చొప్పున పంచారు. వీరు తిరిగి గృహాలు నిర్మించుకోవడానికి ఈ సహాయాన్ని జిల్లా రెవన్యూ అధికారి శ్రీ పి. రమణికాంత్ రెండ అందజేశారు.

కడపభాజీపేట

కడప జిల్లా ఖాజీపేట గ్రామాలలో సమాధి పొందిన శ్రీ హజరత్ ఖాజానయ్యద్ షా సత్కార్ షేవలి ఉరుసు మహోత్సవం ఈనెల 24నుండి 27వరకు జరపడానికి బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని సిద్ధం చేశారు. ఈ ఉరుసు మహోత్సవంలో గొప్ప ఖవ్వాలి పోటీతో బటు వ్యవహారాలు పందిలు కూడా జరుగుతాయి.

కొత్తగూడెం

కలరా, డైయేరియా, వడదెబ్బ మొదలయిన రోగాలకు కలికి వచ్చే ప్రదేశాలు తయారు చేసే సంస్థ "ఇంట్రా పిన్ ఫ్యూయర్స్" కు సింగరేణి కాలరీల అధ్యక్షులు శ్రీ బి. వి. రావుపై ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

దీని క్రింద ఏటా ఖర్చు పెట్టారు. 80000 అది చెయ్యడం జరుగుతుందని వైద్య అధికారి డా. రామమోహన్ రావు ఇన్నారు.

ఇంతకు శ్రీ రావుపై వైద్య అధికారుల కాలనికి కూడా ప్రారంభోత్సవం చేశారు. దీనిని కట్టడానికి రు. 3 లక్షలు ఖర్చయింది.

శ్రీ యం. కె. వి. సుబ్బయ్య అధ్యక్షత వహించారు.

ఒర్మాస్‌లో ఇప్పటి వరకు పని చేస్తున్న డైరక్టర్ జనరల్ ఆఫ్ మెన్స్ అండ్ సేఫ్టీ దక్షిణమండల కార్యాలయాన్ని హైదరాబాదుకు మార్చారు. శ్రీ ఎం. ఎస్. కాప్లాన్ దీనికి అధికారిగా ఉంటారు.

ఉరవకొండలో 'వానవి జయంతి'

ఉరవకొండ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఇటీవల 'శ్రీ వానవి జయంతి' జరిగింది. అనేక కార్యక్రమాలు జరిపారు. ఇదయము నుండి సుప్రభాతము, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయం నుండి అమ్మవారి కలశములను ఉత్సవముతో దేవస్థానం వరకు తీసికొని వచ్చారు. తరువాత వందమంది భక్తి సేకరణ, అర్చనోత్తర శతనామ కుంకుమార్చన, సహస్రనామ పుష్పార్చన జరుపబడింది. సహస్రారాధన, పూలపల్లికిలో అమ్మవారి ఊరేగింపు అతివైభవంగా జరిగింది.

పిరిసిలలో సినిపాటల పోటీలు

సిరిసిల్ల, మే 23 : రాష్ట్ర కళా సినీ గోయర్స్ అసోసియేషన్ శాంతిహాల్‌లో జూన్ రండవ వారం రాష్ట్ర స్థాయిలో నృత్య నాటక, ఏకపాత్రాభినయం, సినీ జానపద పాటలు జరుగుతాయని, ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులలో సినీ ద్వితీయ తృతీయ బహుమతులలో సినీ గోయర్స్ అవార్డులు ఉంటాయని కార్యదర్శి సినీ గోయర్స్ అసోసియేషన్ 3—2—39 సిరిసిల్ల తెలుపుచున్నారు.

ఆదోని

ఆదోని కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచార కళా సమాచార పౌరసంబంధాలశాఖ వంయుక్త ఆధ్వర్యంలో ఆలూరు తాలూకా వేమకల్లు గ్రామంలో జాతి సమైక్యత, కుటుంబ సంక్షేమము, మద్యపాన నిషేధం, అంటరాని తనం నిర్మూలన మొదలయిన ప్రభుత్వ పథకాలకు చిత్రప్రదర్శన, గేయ నాటికలు, పథం ప్రదర్శన ద్వారా ప్రచారం చేశారు.

పల్లె పబ్లిసిటీ ఆఫీసరు శ్రీ ఎలిమోహన్, ఆలూరు ఇ. పి. ఆర్. ఇ. శ్రీ టి. భాస్కర్ రావు పథం ప్రదర్శన నిర్వహించారు.

వేమకల్లు మహిళా సర్పంచు శ్రీమతి ఎస్. రాజలక్ష్మమ్మ వందన సమర్పణ గావించారు.

ఆలూరు తాలూకా కర్కూరవేడు గ్రామములో వైద్య ఆరోగ్య సిబ్బంది మహిళా సంఘములకు ఇ. ఓ. కోఆపరేటివ్ శ్రీ శ్రీనివాసులు ప్రారంభోత్సవం చేశారు.

మానవ కార్యవర్గములకుగాను అధ్యక్షుడుగ శ్రీ డా. చంద్రశేఖర్, కార్యదర్శిగా శ్రీ కె. మల్లయ్య, మరో 4 డైరెక్టర్లను ఎక్కగ్రీవంగా ఎన్నుకున్నారు. (స్వ.వి.)

ఖనిల ఆలూరు తాలూకా హర్డగేరి గ్రామంలో విధి నాటకము చూస్తూన్నప్పుడు మేడ కూలి 23 అక్కడికక్కడే మరణించిన వారికి, గాయపడిన వారికి సహాయార్థం ఆలూరు తాసిల్దారు శ్రీ ఎం. ఒబులేశుపెట్టి అధ్యక్షతన విన్న నమస్కారం జరిగింది. మృతుల కుటుంబములకు రు. 500 వంతున, తీవ్రంగా గాయపడ్డ వారికి రు. 200 వంతున, స్వల్పగాయాలు తగిలిన వారికి రు. 100 చొప్పున ఆర్థిక సహాయాన్ని ఆలూరు ఎం. ఎల్. వీ. శ్రీ మహేశ ఈరన్న అందజేశారు. మొత్తం రు. 4500 నగదుకా ఇవ్వడం జరిగింది.

నభికు ఆలూరు సమితి మాజీ ప్రెసిడెంటు శ్రీ పెద్. పి. వీరారెడ్డి, గ్రామ సర్పంచు శ్రీ బి. రామన్న, తాలూకా పౌర సంబంధాల అధికారి శ్రీ భాస్కరరావు పాల్గొన్నారు.

ఆదోని లాల్‌బహదూర్‌శాస్త్రి మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో 19వ రోజు జరిగిన క్వార్టర్‌లో సికింద్రాబాదు 11 జట్టు కడప జట్టును 4—0 గోలులతో వోడించి ఘనవిజయాన్ని సాధించింది. (స్వ.వి.)

సిమెంటు కొరత

కరీంనగర్‌లో సత్రకమయిన సిమెంటు సంపిణ లేకపోవడంవల్ల గృహనిర్మాణం, మైనర్ ఇరిగేషన్, పరిశ్రమల పనులు జరుగకపోడం వలన తాపీ పనివారు పూర్తిగా కూర్చోవలసి వస్తున్నది.

రమీజాబీ (1 పేజీ తరువాయి)

ఏ రికార్డులు తగులబడ్డాయో తమకు తెలియదు గనుక ప్రాణభయలేదని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జవాబిచ్చారు.

రిక్షానడిపే వ్యక్తి పదా రెడ్డిని గుర్తించమని మము పోలీసు కానిస్టేబుళ్లను తీసుకెళ్లలేదని ఆయన చెప్పారు.

మే 8 వ తేదీ నుండి ఈ రోజు వరకు మీరు ఏ పని చేస్తున్నారన వ్యాయమూర్తి ప్రశ్నకు తాము ఉన్నత అధికారుల ఆజ్ఞలపై ఇంజా హైకోర్టుకు వస్తున్నామనారు వారి లోపలి ఎందుకు రావడంలేదని ప్రశ్నించగా తమకు సాక్షి గనుక పలుకరావడం జరిగిందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సమాధానం చెప్పారు. హైకోర్టుకు వెళ్ళవలసినదిగా ఉన్నతాధికారుల ఆజ్ఞలు వ్రాతపూర్వకంగా ఉన్నాయా నగా తెవని అయన వ్రాశారు.

రిక్షానడిపే వ్యక్తి పదా రెడ్డి వద్ద స్టేట్‌మెంటు తాము తీసుకోలేదని సాక్షి చెప్పారు. పదా రెడ్డి వద్ద తాను స్టేట్‌మెంటు తీసుకొన్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారని నాయవాది సాక్షి దృష్టికి తీసుకురాగా అది నిజం కాదన్నారు.

రమీజాబీ వ్యభిచారిణి, అపహరణ, హత్యలు, మానంభంగాలని తమకు ఒకరి ద్వారా సమాచారం అందినదని శ్రీ రమణారెడ్డి న్యాయవాది శ్రీ చారి ప్రశ్నలకు బదులుగా చెప్పారు. ఇదే విషయాన్ని ఎప్రిల్ 7వ తేదీ కేసుడయిరీలో వ్రాసినట్లు చెప్పారు.

పోలీసుస్టేషన్‌లో రమీజాబీపై ఏవిధమైన అత్యాచారం విజరగన ... చిన్న కేసులు రిజిష్టరులో తప్పుడు వ్రాతలు ఎందుకు వ్రాయవలసి వచ్చిందని శ్రీ చారి ప్రశ్నించగా, ఆ డయరీని హెడ్‌కానిస్టేబుల్ సంబాదించి అవ్యవస్థీకరణ వ్రాశారనీ, దీనిని అయన సరిగా వివరించగలరనీ, తాము ఈ విషయంలో ఏమీ చెప్పలేమని శ్రీ రమణారెడ్డి అన్నారు.

హెడ్‌కానిస్టేబుల్ మార్చి 30 నుండి ఏప్రిల్ 7 వ తేదీ వరకు తమకు కనబడలేదనీ అతను మెడికల్ లీవ్ పెట్టాడనీ అందువల్ల అతనివద్ద స్టేట్‌మెంటు తీసుకోలేదని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చెప్పారు.

నాయవాది శ్రీ కన్నాబిరాం చేసిన క్రాస్ పరీక్షలో మార్చి 30 వ తేదీన నల్లకుంట పోలీసు స్టేషన్‌పై జరిగిన దాడిలో రికార్డులు దగ్ధమయినాయని గానీ, వీ. సీ. పీ, గాయపడినట్లు గానీ తమ పోర్టుపుస్తకంలో వ్రాయలేదనీ శ్రీ రమణారెడ్డి పేర్కొన్నారు.

రిమాండ్ డయరీ ముందుగా వీ.సీ.పీ. డి. సీ. పీ. శాంతి భద్రతలు కమీషనర్, డి. ఐ. జి. నేరాలు ఐ. జి. పీ. అంటే కలిసి డి. ఐ. జి.(నేరాలు) కార్యాలయంలో సమాధేశమైనట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

తిరుపతిలో కాంట్రాక్టర్లచే పనుల నిలిపివేత

తిరుపతి, మే 23: తిరుమల తిరుపతి దేవస్థానం రోడ్లు, భవనాల శాఖ, పీ. డబ్ల్యు. డి. శాఖ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రైల్వే శాఖలో పనిచేసే కాంట్రాక్టర్లంతా గత గురువారంనుండి పనులను అర్థాంతరంగా నిలిపి వేశారు.

కూలీల రేట్లు, వస్తువులు పెరిగిన తరుణంలో పని చెయటం సాధ్యంకాదని కాంట్రాక్టర్లు తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి శ్రీ పి. సుబ్బారెడ్డి అధ్యక్షతన కాంట్రాక్టర్లు చిన్న కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పనులను నిలిపివేయడానికి కాంట్రాక్టర్లు నిర్ణయించినట్టు కాంట్రాక్టర్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

చేవెళ్ళలో టెలిఫోన్ ఎక్స్చేంజ్ ప్రారంభం

హైదరాబాదు, మే 23: ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్స్ యూనియన్ దినోత్సవం సందర్భంగా హైదరాబాదు జిల్లా చేవెళ్ళలో టెలిఫోన్ ఎక్స్చేంజికు టెలి కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ శ్రీ టి. హెచ్. చౌదరి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోను, హైదరాబాదు టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలకి 8 టెలిఫోన్ ఎక్స్చేంజలను, సుదూర ప్రాంతాలకు పబ్లిక్ టెలిఫోన్ కేంద్రాలను ప్రారంభించినట్లు శ్రీ చౌదరి తెలిపారు. మెదక్ జిల్లాలోని శివంపేట—సంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలోని మంగల్‌పేట్—చేవెళ్ళకు, మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్‌కోల్—నారాయణపేటకు, అదిలాబాద్ జిల్లాలోని ఇల్లందు—నరసాపూర్‌కు ఎలక్ట్రిక్ టెలిఫోన్లను ఏర్పాటుచేశారు.

భుట్టో పిర్యాదుల పరిశీలనకు కోరు ఆదేశం

రావల్పిండి, మే 23 : జైలు జీవితం ఎలా వున్నదో మాజీప్రధాన మంత్రి శ్రీ భుట్టో చేస్తున్న పిర్యాదుల నిజానిజాలను విచారించి దాని పరిష్కారం చేయవలసిందిగా పాకిస్తాన్ సుప్రీంకోర్టు ఆదేశించింది.

మరణ శిక్షపై అప్పీలు విచారణ రెండవ రోజు అనగా 21వ తేదీన భుట్టో న్యాయవాది శ్రీ యాహ్యాభక్తియార్ గత వాలుగు రోజులుగా భుట్టో తేరీరు, మాత్రమే సేవిస్తూ వచ్చారని, జైలు పరిస్థితులు పట్ల నిరసనగా ఆయన ఈ తీ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శ్రీ భక్తియార పరిస్థితులు కొద్దిగా మెరుగు చేయబడినవన్నారు. టాయిలెట్ సౌకర్యం కల్పించడంతో సహా కల్పించబడిందని, ఇప్పుడు ఒకే ఒక గార్డు డ్యూటీలో వున్నారనిచెప్పారు. జైళ్ళ ఇన్స్పెక్టర్ వారు ఉన్నతాధికారి జైలును తనిఖీ చేశారని వెల్లడించారు.

జిగం సన్నకును లాహోరునుంచి తీసుకువచ్చారని అయి తన భర్త భుట్టోను జైలులో కలుసుకున్నారని తెలియజేశారు.

నిన్న కోర్టు విచారణకు బారిస్టర్ శ్రీ మెర్విల్ విలియమ్స్ హాజరయారు. పాకిస్థాన్ వ్యాయవాది శ్రీ ఎం. జడెల్ కూడా వచ్చారు శ్రీ విలియమ్స్ లండన్‌కు తిరిగి వెళ్లక అంతర్జాతీయ మానవ హక్కులసమాఖ్యకు నివేదిక సమర్పిస్తారు.

లేఖలు

పాత్యాంశం చేయండి!

ఆర్య, నవ రాష్ట్రంలోని వివిధ దినాలయాల ఆధ్వర్యన గల సంస్కృత కళాశాలల్లో చాలామంది విద్యార్థులు సంస్కృతం చదివి, ఒ. ఓ. ఎల్., బి. ఏ. ఓ. ఎల్. ఉత్తీర్ణులవుతున్నారు. వీరికి ఎక్కడ ఉద్యోగాలు దొరకడంలేదు. సంస్కృత ఎం. ఏ., ఎం. ఓ. ఎల్. ఉంటాయి తెలుగు ఓ. ఓ. ఎల్. కనిపించి లాభంలేదు.

ఇతర రాష్ట్రాలవైపైన మన రాష్ట్రంలో కూడ ప్రతి జూనియర్ కళాశాలలలోనూ, హైస్కూల్‌లోనూ, ప్రాథమిక పాఠశాలలోనూ సంస్కృతాన్ని ఒక పాఠ్యాంశంగా జతచేయాలని కోరుతున్నాము. ఇందువల్ల సంస్కృతకళాశాలల్లో, పాఠశాలల్లో చదువుకున్న విద్య సార్థకమవుతుంది. అన్ని భాషలకు మూల భాషగా నున్న సంస్కృతంలో అధ్యయనం చేయాలని కుతూహల పడేవారి ఆకాంక్ష తీరుతుంది. కరీంనగర్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిలో కరు ఇదానికి వెనుకడారు. ఈ పరిస్థితి కూడా తప్పుతుంది. సంస్కృతాన్ని అందరూ పెగడే వారున్నా చదివిన వారికి జీవికలేదు. అధికారులు మా సూచనలు పరిశీలించి జీవకాపాధి కలిపించాలని విన్నప్తి.

సిరిసనగాల్, శ్రీమన్నార తాలూకా చార్య, ఆర్. రజంద, గువ్వాల పుర్,(కరీంనగర్)

జూనియర్ లెక్చరర్లుగా ప్రమోషన్

ఆర్య, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఎం. వి. ఎం. యూనిట్. సి. లో 1వ క్లాసు 2వ క్లాసు వచ్చిన ఉపాధ్యాయులను జూనియర్ లెక్చరర్లుగా నియమించుచున్నారు. 3వ క్లాసు వచ్చిన ఉపాధ్యాయులకు తగిన ప్రోత్సాహము లేదు. వీరు కష్టపడి డిగ్రీ సంపాదించినందులకు ఫలితము ఏ మాత్రమూలేదు. ఆర్టులో ప్రమోటుగా చదివిన వారికి 2వ క్లాసు రావటము చాల కష్టము. 7 సం.ల సర్వీసుండి 3వ క్లాసు సంపాదించుకున్న ఉపాధ్యాయులను కూడా లెక్చరర్‌గా ప్రమోట్ చేయుటకు తగిన ఉత్తర్వులను ఒసగవలసినదిగా అధికారులకు విజ్ఞప్తి చేయుచున్నాను.

సి. తిమ్మారెడ్డి, కస్పీనరు, ఆంధ్ర ప్రదేశ్ బి. ఇ. డి., ఉపాధ్యాయులవరియు ప్రధానోపాధ్యాయ పండితుల అసోసియేషన్, జమ్మలమడుగు.

హరిజనుల సమస్యలు

ఆర్య, శ్రీ పి. నరసప్పగారు, రాయచూరు నుండి ఆంధ్రపత్రికలో ప్రచురించబడుచున్న హరిజనులను గూర్చి వారు వివరించుచున్న ఉత్తరములు విషయములు నాకుఎంతగానో ఆనందం కలుగుచున్నది. తెలియని విషయములు ఎన్నో ప్రజలకు తెల్పుచున్నారు. అట్లు ప్రజలకు ఎన్నో విషయములు తెలియజేయ

బేషరతుగా రాజకీయ ఖైదీల విడుదలకు డిమాండ్

హైదరాబాద్, మే 23: ప్రజాస్వామ్య హక్కుల పరి రక్షణ సంస్థ జంట నగరాలశాఖ మే21వ తేదీన రెండవ సదస్సును జరుపుకొంది. స్వాగత నృత్యోపన్యాసం తరువాత ప్రముఖ విప్లవ వాది శ్రీ విజయకుమార్ సదస్సును ప్రారంభించారు.

రాజకీయ ఖైదీల నందరినీ బేషరతుగా విడుదల చెయ్యాలనీ, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పి. డి. చట్టానికి సస్తి చెప్పాలనీ, శ్రీకాకుళం తూర్పు గోదావరి, ఖమ్మం వరంగల్ జిల్లాలో ఆకల్లోలిత ప్రాంతాల ప్రకటనని రద్దుచేసి ప్రజలపై నిర్బంధానికి సస్తి చెప్పాలనీ, దేశ వ్యాపితంగా జరుగుతున్న కోర్కెల సాధన కోసం సంఘటిత పడి ముందుకు వస్తున్న ప్రజలపై నిర్బంధ కాండని, కల్పులని తక్షణం అన్నిరాష్ట్ర ప్రభుత్వాలు ఆపి వేయాలని, ప్రజలపై ఎక్కడ కల్పులు జరిగినవెంటనేహైకోర్టు న్యాయమూర్తిచే న్యాయ విచారణ జరిపించి దోషులయిన అధికారులను శిక్షించాలనీ, గత దశాబ్దంగా దాదాపు ఎడతెగకుండా జంట నగరాలలో విసేదాజ్ఞలు అమలులో ఉంచు న్నిషండిస్తూ వాని తక్షణం ఎత్తి వేయాలనీ ఈ సమావేశం కోరింది.

ఒ. పి. డి. ఆర్. వారి ప్రజా కమిటీ ఈ మధ్య జంట నగరాలలో జరిగినకాల్పులు అవాంఛనీయమవు, అక్రమమవు అని తేల్చిన దస్త్రాలు ఆకాల్పులపై తక్షణ న్యాయ విచారణ జరిపించాలని, అనేక దమర్జన్యాలకు ధురంతాలకు విలయాలుగా ఉన్న పోలీసు లాకప్పు పద్ధతిని వ్యవస్థీకరించి కేవలం బ్యాడ్ పీరియల్ కస్టడీని మాత్రమే అమలు పరచాలని, ఆనుమానితులను ఒక మాజిస్ట్రేటు, ఇద్దరు ప్రజా ప్రతినిధుల సమక్షంలో మాత్రమే ప్రశ్నించాలనీ, ప్రజా ప్రతినిధులు పోలీసు స్టేషన్లని పర్యవేక్షించే నిర్బంధం చేయాలని కూడా సమావేశం వీజ్ఞప్తి చేసింది.

కార్మికుల పోరాట రూపాలయిన ఘెరావ్ గొస్సలను సరుగాను, వారి అత్యంత ప్రాథమిక హక్కులైన సమ్మె హక్కును లోపించు కారిగను నిషేధించ నిక కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆపి వేయాలని కోరుతూ, ఈసదస్సు తీర్మానాలని అమోదించింది.

సాయంత్రం జరిగిన బహిరంగ సభలో డాక్టర్ ఆలమ్ కుంద మిరి, వెంకట కృష్ణ, రామకృష్ణారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

అగ్నిప్రమాదంలో పొయినవి పోగా మిగిలిన సామానులను ఎండిపోయిన బందరు కాలువ ఒడ్డుకు చేర్చుకుంటూ విలపిస్తున్న భాస్కరరావుపేట బాధితులు. ఈ దుర్ఘటనలో 10 వేల మందికిపైగా జనం నిరాశ్రయులయ్యారు.

వర్ధమాన దేశాలకు సాయం: భారత్, ఆస్ట్రియా సహకారం

వియన్నా, మే 23: తృతీయ ప్రపంచదేశాలలో ముఖ్యంగా ఆఫ్రికాలో పారిశ్రామికాభివృద్ధి కి దోహదం చేసే పనతుల కల్పనకు సంబంధించిన బృహత్ పథకాన్ని అమలు చేయడంలో పూర్తి సహకారం ఇంగలమని భారత్ హామీ ఇచ్చింది. ఈ పథకాన్ని ఆస్ట్రియా చాన్సెలరు శ్రీ క్రియిస్కీ రూపొందించి వున్నాలు. వివిధ దేశాలు ఈ పథకాన్ని అమలు చేయడంలో సహకరిస్తారు.

శ్రీ క్రియిస్కీతో భారత విదేశాంగ మంత్రి శ్రీ వాజపేయీ గంటసేపు సంభాషించారు. శ్రీ క్రియిస్కీ "ఉపాజనిత" భావాన్ని ఒకవిధంగా ఆఫ్రికాకు "మార్షల్ పథకం"తో పోల్చవచ్చని శ్రీ వాజపేయీ వర్ణించారు. భారత్ యుధాశక్తి ఈ పథకానికి తోడ దుతుందని చెప్పారు.

సుశిక్షితులయిన శ్రామిక శక్తి అపారంగా వున్న భారత్‌వంట దేశాలు ఈ పారిశ్రామిక పనతుల కల్పన కృషిలో ప్రముఖ పాత్ర వహించగలవని శ్రీ క్రియిస్కీ సూచించారు. ఈ విషయం నిన్న శ్రీ వాజపేయీ ఆస్ట్రియా విదేశమంత్రి శ్రీ విలిబాల్డ్‌ఫెర్ చర్చించుకున్నారు. విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా రాయబారి శ్రీ కె. పి. సింగ్ కూ చర్చలలో మంత్రికి తోడ్డడ్డారు.

భారత్‌తో తమకుగల పరిచయం, అనుభవం గురించి శ్రీ క్రియిస్కీ ప్రస్తావించారు. భారత్‌లో ప్రజాస్వామ్యం పునస్థాపన పట్ల ఆయన తమ హర్షం వెలిబుచ్చారు. రండు బగ్గరాజ్యాలతో తుల్యస్థితి సంబంధాల వృద్ధి కి భారత్ అనుసరిస్తున్న విధానాన్ని ప్రశంసించారు. ఆస్ట్రియా కూడా ఈ విషయంలో విజయం సాధించిందని కనుక ఇతర దేశాలు కూడా ఇరువు ఆగ్ర రాజ్యాలతో స్నేహసంబంధాలు కలిగి వుండడంలో ఇబ్బంది ఏమీ వుండకూడదని సమర్థించారు. దక్షిణాఫ్రికాపట్ల ఇరువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసుకున్నారు. నమిబియా, జింబాబ్వేలలో సత్వరమే మెజారిటీ పాలన ఏ దటానికి మరింత శీఘ్రంగా కృషి జరగాలని బ్రిటన్ ప్రభుత్వం పట్ల శ్రీ క్రియిస్కీ తమ వలుకుబడి నుపయోగించాలని శ్రీ వాజపేయీ కోరారు.

పశ్చిమానియా, పైప్రస్, దక్షిణాఫ్రికా సమస్యలకు శాంతియుత పరిష్కారం ఆవశ్యకత గురించినొక్కి చెప్పారు. చైనాతోసంబంధాల వృద్ధి కి భారత్ చేస్తున్న ప్రయత్నాలను వాజపేయీ వివరించారు.

ఇరువురుదేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక, శాస్త్రీయరంగాలలో మరింత క్రియాశీల సహకారం పెంపొందాలని ఇరువురువిజ్ఞాలలో అంగీకరించారు. భారత పరిశ్రమల మంత్రి వియన్నా సందర్శించవచ్చని ఈ చర్చలలో సూచించబడింది.

నిరుద్యోగిత, సూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ గురించి మంత్రులు సమీక్షించారు.

రేడియోలు, టేపు రికార్డులు చౌర్యం చేసే ముఠాఅరెసు

బొంబాయి, మే 23: షిప్పులలో విలువయిన వస్తువులను దొంగిలించేఒకముఠావారు పోలీసులు ఇక్కడ పట్టుకున్నారు. ఈ ముఠాలో నలుగురు సభ్యులున్నారు. వారి వద్దనుండి ఖరీదయిన ట్రాన్సిస్టర్లు, టేప్‌రికార్డర్లను పోలీసులు వశపరచుకున్నారు.

ఈ ముఠా సేల్స్‌మన్ దృష్టివి మంలో పైపుకు మరల్చి విద్యుత్ పరికరాలను దోపిడీలు జరుపుతున్నట్లు పోలీసులు చెప్పారు. వారివద్ద నుండి రు7,500లు విలువచేసే టేప్‌రికార్డర్లను స్వాధీనపరచుకొన్నట్లు పోలీసులు చెప్పారు.

ఈ ముఠాలోని సభ్యులను మెట్రో పాలిటన్ మెజిస్ట్రేటు ముందు హాజరు పరచారు. 14 రోజుల పోలీసు కస్టడీలోపంచ వలసిందిగా ఆయన ఉత్తర్వు చేశారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

దారిదోపిడి

కర్నూలు, మే 23: నలుగురు దుండగులు అళ్లగడ్డనుండి వస్తున్న లారీని ఆపి లారీలోని సామాన్లు దోచుకున్నారు. శనివారం రాత్రి దొర్విపురి, భీమునిపుడి గ్రామాలలో ఈ దోపిడి జరిగింది.

సంజయ్‌కి వ్యతిరేకంగా వాజ్యాలం ఇవ్వనని చెప్పాను: ఓంప్రకాశ్ సాక్ష్యం

న్యూఢిల్లీ, మే 23: శ్రీ సంజయ్ గాంధీకి వ్యతిరేకంగా తాము ఆరోపణ వాజ్యాలం ఇవ్వబోమని మొదట నుంచి సి. బి. ఐ అధికారులకు చెబుతూనే వచ్చామని ఎదురు తిరిగిన ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ ఓం ప్రకాశ్ సోమవారం నాడు అదనపు సెషన్సు జడ్జి శ్రీ ఓ ఎస్ వోహ్రాకు తెలియచేశారు.

కోర్టులో గడువుల తీరులు చదివినఅభియోగపిట్కు, తాము సాక్ష్యంలో చెప్పిన దనికన్న వ్యత్యాసాలున్నాయని పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ రామ్‌జత్ మలానీ జరిపిన క్రాస్ పరీక్షలో అయన అంగీకరించారు.

అయితే తాను కోర్టులో చెప్పిన దనిని గట్టిగా సమర్థించారు. అభియోగపత్రం కోర్టు పైన ఆరోపణలు వాజ్యాలు కొన్ని ఏర్పరచాలని సి. బి. ఐ. నన్నారు. సి. బి. ఐ. ఒత్తిడివలన తనకు రక్షణ కలించ వలసిందిగా కోర్టును అర్థించారు.

అభియోగపత్రం మీద సంతకం చేశాక వివరంగా శ్రీ సంజయ్ గాంధీని కలిసి ఆరోపణలు వాజ్యాలు తనకి వ్యతిరేకంగా సి. బి. ఐ. చేస్తున్న పనిని ఎందుకు విమర్శించలేదని శ్రీ జీవీ మలానీ ప్రశ్నించగా, అయన కూడా ఈ విషయంలో ఒక ముద్దాయి గనుక అందుకు ప్రయోజనం ఉండదనుకున్నానని శ్రీ ఓం ప్రకాశ్ జవాబు చెప్పారు. తమకు సంజయ్ గాంధీని కలుసుకున్న పి. బి. ఐ. మీద దాని ఫలితం ఉండదని కూడా అన్నారు. అభియోగపిట్ దాఖలు చేసిన రెండు రోజుల తర్వాత కూడా వారు గుర్గాంలోనే తమపై నిఘా వేసి ఉంచారని చెప్పారు.

గీత సంవత్సరం మే 19, 20 తేదీలలో తనను సీరాల ప్రదేశానికి తీసుకు వెళ్లిన సి. బి. ఐ. అధికారులు, తిరిగి వస్తూ మారుతీ కార్మిక సంఘం అగ్రనాయకుడు శ్రీ వీజేంద్ర సింగ్‌ను కూడా పట్టుకున్నారని అభియోగపిట్‌లో తెలిపారు. జేరుకోడు గదా అని శ్రీ జీత్ మలానీ గుర్తు చేశారా, అదనికి సి. బి. ఐ. కార్యాలయానికి తీసుకు రావడానికి శ్రీ విజేంద్ర సింగ్ ఇంటికి వారు వెళ్లారని ఓంప్రకాశ్ గట్టిగా తెలియజేశారు. సంజయ్ గాంధీకి వ్యతిరేకంగా తమకు లంచం ఇవ్వడం వలసిందని అనాడే అధికారులు తనను కోరారని చెప్పారు.

తనకు గుర్తున్నంత వరకు 1975 నవంబరులో "సస్పెన్సు కర్కశ", శిల్పాను మారుతి ఫ్యాక్టరీ అవరణలో తగిలి బెల్టు సస్పెండు తరువాత మధ్యాహ్నంరెండుకు రాత్రి 10వరకు డ్యూటీలో ఉన్నామని మారోప్రశ్నకు బదులు చెప్పారు. అంతకుముందు శ్రీ ఆర్. బి. కేడ్కర్, శ్రీ కె. ఎస్. యాదవ్ లతో కలిసి ఫిల్మ్ తీసిన తగలబెట్టాక నడం సరికాదని అన్నారు.

రంగు మారిన ధాన్యం కొనుగోలుమరికొంతరాయితీ

హైదరాబాద్, మే 23: మంగళ 3 లాభించగలదని, బాగా చెడిపోయిన ధాన్యం విషయంలో రైతులకు ఏవిధంగా పరిహారం ఇవ్వాలో చెప్పడం కష్టమన్నారు. అప్పులు, పన్నులు మొదలైన వాటిని ఇవ్వడంలో కొంత అభయదాన్యం చూపించ వలసి ఉంటుందన్నారు.

కొనుగోలు కేంద్రాలు బాగావనిచేస్తున్నాయనీ, రైతులకు నీలియనత నవుకర్యం ప్రభుత్వం కలుగ జేస్తుందనీ, ఉప్పెన, తుఫానువల్ల బాగా దెబ్బతిన్నచోట్ల, సర్వనాశనమైన చోట్ల రాష్ట్ర ప్రభుత్వం సహాయానికి కూడా కొన్ని అవధులు ఉన్నా యున్నారు.

హైదరాబాద్, మే 23: పంటలు నుంచి రంగు మారిన ధాన్యం లేనుకొనడంలో ఇప్పుడు 2 శాతం కటింగు పెడ వుండలవచ్చునన్న నిర్ణయం అరశాతం వరకు పెంచ బుందని పౌరసరఫరా శాఖ మంత్రి శ్రీ అగిశం నీరసు నేడు సచివాలయంలో పత్రికల వారితో మాట్లాడుతూ తెలియ జేసారు.

ఇందువల్ల రైతుకు కింటాల్‌కు రు. 1.25 మిగలగలదని ఆయన అన్నారు. తమ గుంటూరు, కృష్ణ జిల్లాలలో 20, 21, తేదీలలో వ్యవసాయదారులు, ఇక్కడ 20 ఇంద్రలు పని చేస్తున్నారనీ, పరిశీలించ బడిన రు1వేలకింటాల్ధాన్యంలో 21,832 కింటాల్లు కొనుగోలు జరిగిందనీ, మిగతా వాటి విషయంలో రైతులు నమ్మకానికి నిరాకరించడం గాని, ధాన్యం నమ్మకానికి రాకపోవడం గాని జరిగిందనీ, అన్నారు. రేపల్లె, బపట్ల, ప్రాంతాలలో ధాన్యం బాగా రంగుమారిపోయి బాగాదెబ్బతిన్నదనీ, ఎట్ట మినహాయింపులూ వారికి లాభించ వని చెప్పారు. ఈ రండు జిల్లాలో దెబ్బతిన్న ధాన్యం దిదిపు 83వేలటన్నులు ఉన్నదని, ఎవరో చెప్పినట్లు 7 లక్షల టన్నులు లేనే రైతులు మరికొన్ని మినహాయింపులను కోరారనీ, దని ప్రకారం పైకి కొన్యం కలుగ జేయబడుతుందని చెప్పారు. ఆక్కుళ్లు వేసిన రైతులకు తాము ఇపుడు కల్గించిన కొరకంతో క్వింటాల్‌కు

పొగాకు కొనుగోళ్లు: లచ్చన్న సూచనకు ప్రధాని వైముఖ్యం

హైదరాబాదు, మే 23: 1977లో సాగకు కొనుగలు దారులు ఉత్పత్తి దారులకు చెల్లించిన సగటు రేటునే 1978లో కూడా చెల్లించేట్లు చూడాలని శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ లచ్చన్న చేసిన ప్రతిపాదనను ప్రధాని మురార్జీదేశాయ్ తిరస్కరించారు.

1977లో చెల్లించిన రేటుకన్నా వర్తమాన సంవత్సరంలో తక్కువ చెల్లిస్తే అమొత్తాన్ని కొనుగోలుదారు చేత, ఉత్పత్తి దారులకిప్పించాలని శ్రీ లచ్చన్న చేసిన సూచన ఆచరణసాధ్యం కాదని ఆయన అన్నారు. శ్రీ లచ్చన్నకు శ్రీ దేశాయ్ వ్రాసిన లేఖలో పైఅభిప్రాయాలను వెల్లడించారు. శ్రీ లచ్చన్న ప్రతిపాదనను గురించి తాము పరిశీలించిన మీద అది ఆచరణసాధ్యం కాదని చెప్పటానికి చాలా విచారిస్తున్నామని ఆయన అన్నారు. ఉత్పత్తి దారులకు రక్షణ కల్పించడానికి, వివిధగ్రేడులు పాటించుకు మద్దతు ధర నిర్ణయించడం ఒక్కటే పరిష్కారమార్గమని, అయితే దానిని నయితం అమలు పరచటం చాలా కష్టంకాగలదని ఆయన అన్నారు. ఎక్కడైనా యిలకన్నా చేయుకల్గింది ఏమీ లేదని ఈ ప్రతిపాదనను వాణిజ్యశాఖ చురుకుగా పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

ముగ్గురి మృతి

రాయపూర్, మే 23 గత రెండు రోజులుగా రాయపూర్‌లో పడగాల్పులు ప్రబలంగా వీస్తున్నాయి. ఈ పడగాల్పులలో ముగ్గురువ్యక్తులు దుర్మరణం చెందారు, పడదెబ్బతగిలిన 12 మందిని ఆస్పత్రిలో చేర్చారు,

రేషన్ దుకాణాలు

ఆంధ్రప్రదేశ్ రేషన్ దుకాణాల సంఘం అధ్యక్షులు శ్రీ కె. వి. రమణ రావు ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు ప్రపంచ యువజనోత్సవాలను నిర్వహించటానికి కార్యక్రమాలు తీర్మానించారు. నగర కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎం. భాగయ్య ఈ ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

రాజధాని వార్తలు

ఐ. టి. ఐ శిక్షణా సంఘం హర్షం

పారిశ్రామిక శిక్షణా సంస్థలలో అనేక మంది విద్యార్థులను డబల్ చేయడం జరిగిందనీ, వారికి సరైన విద్యార్హతలు లేవనీ, ఈ విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలను నిర్వహించడనికి ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఇటీవల కార్మికసాఖ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి చేసిన ప్రకటనపట్ల ఐ.టి.ఐ. శిక్షణా సంఘం హర్షం ప్రకటించింది.

తక్కువ ధరకు వోటు పుస్తకాలు

జంట నగరాలలోని విద్యార్థుల కొరకు భారత స్కౌట్స్, గైడ్స్‌శాఖ రోవర్‌పి ట్స్ సలహా సంఘం ఎత్తిన్ సైజు వోటు పుస్తకాల తయారీని చేపట్టింది. ఈనెల 24 వ తేదీనుండి దోపులీగూడాలకిని ప్రధాన కార్యాలయంలో లభిస్తాయి. 100 పేజీల పుస్తకం—60 పైసలకు, 200 పేజీల పుస్తకం రూపాయకు లభ్యమవుతాయి. ఈ పుస్తకాలను కొనుగోలుచేసే విద్యార్థులు తమ విద్యా సంస్థల ప్రధానాధికారులవద్దనుండియోగ్యతా పత్రాలను పట్టుకు రావల్సి ఉంటుంది.

క్షయ వ్యాధి పై పునరుచ్చరణ తరగతులు

రాష్ట్ర టి. బి. అసోసియేషన్, నగర హైదరాబాదు జిల్లా శాఖల ఆధ్వర్యాన జూన్ నెలలో వారంలోగాని, జూలై మొదట వారంలో గాని ఎర్రగడ్డలో టి. బి కేంద్రంలో క్షయవ్యాధిపై పునరుచ్చరణ తరగతులు ఒకరోజు నిర్వహించ బడతాయి. క్షయవ్యాధి గురించి ప్రముఖ నిపుణులు ప్రసంగిస్తారు.

26 న ప్రపంచ యువజనోత్సవం

జన్వినరు శ్రీ పి. విరంజనరావు అధ్యక్షతన జరిగిన నగర యువజన ఇందిరాకాంగ్రెస్ సమావేశంలో ఈనెల 26వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు ప్రపంచ యువజనోత్సవాలను నిర్వహించటానికి కార్యక్రమాలు తీర్మానించారు. నగర కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎం. భాగయ్య ఈ ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

కాంగ్రెస్‌కుమద్దతుఇవ్వబోము కర్షక కార్మికపక్ష నిర్ణయం

నందేడ్, మే 23: జనతా పార్టీతో స్నేహ సంబంధాలను త్రెంచి వేసుకున్నప్పటికీ, దని ఉద్దం కాంగ్రెసుకు తాము మద్దతు నివ్వడానికి సిద్ధంగా వున్నట్లు ఎంతమాత్రం కదని కర్షక కార్మికపక్ష శాసన సభ్యుడు శ్రీకిషన్ రావ్ దేశ్‌ముఖ్ ఒక ప్రకటనలో తెలిపారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంతరావు పాటిల్ ఇటీవల ఢిల్లీలో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఇది కేవలం గాలివార్త తరహా ప్రచారం తప్ప మరేమీ కదని స్పష్టం చేశారు. మున్నాందు కాంగ్రెసును తమపార్టీ వ్యతిరేకించడమే గాక మహారాష్ట్రలో "చెక్కర్ లాబిలు తుదిపెట్టడానికి కూడా క్రియాత్మకంగా కృషి చేస్తుందని వివరించారు.

ఆళ్ళగడ్డలో హత్య

కర్నూలు, మే 23

ఆళ్ళగడ్డలో అలంకార్ ఫోటోస్టూడియో మేడమీద నిద్రిస్తున్న శివశంకరరెడ్డి అనే వ్యక్తిని గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు హత్య చేశారు. ఈ సంఘటన గత అదివారం రాత్రి జరిగింది. ఈ హత్యలో మారణాయుధాలను ఉపయోగించినట్లు తెలుస్తున్నది. ఈ హత్యకు కారణం గతంలోనివ్యక్తిగత కక్షలే కారణమని తెలుస్తున్నది.

రైలు దోపిడీ ఒక వ్యక్తి కాల్చివేత

ఆగ్రా, మే 23: ఇక్కడకు 20 కి. మీ. దూరంలో కోటం — దుంకుమా స్టేషన్ మధ్య పాయిధ దుండగుల ముఠా ఒకట తుఫాన్ ఎక్స్‌ప్రెస్ మొదటి తరగతిపెట్టలో ప్రయాణిస్తున్న ఆటెండెంటును కాల్చివేశారు. టికెట్ కలెక్టరును పాంచారు రాజకోమండ స్టేషనులో ఈ ముఠా ఆ పెట్టెలో చొరబడ ప్రయాణికులను పిస్తోల్ చూపి బెదరించి దోపిడి చేయసాగారు. టికెట్ కలెక్టరు కల్పించు కోగా ఆయనను పొడచారు. ఆటెండెంటును కాల్చి చంపి కనుస్తున్న రైలునుంచి దూపికి పారిపోయారు పోలీసుల ఆ దుండగులకోసం మథురాస్టేషన్ వద్ద గాలింపు సాగించారు. రైలు ఒకగంట సేపు ఆలస్యమయింది.

ద. మ. రైల్వేలో 18 రైళ్ల పునరుద్ధరణ

హైదరాబాద్, మే 23 బొగ్గు సరఫరా మెరుగు పడటం దృష్ట్యా మంగళవారం నాలుగుజతల బాడ్‌గేజ్ ప్రయాణికుల రైళ్ళనూ, అయిదు జతల మీటర్ గేజ్ పసింజర్ రైళ్ళను తిరిగి ప్రారంభించాలని దక్షిణమధ్య రైల్వే నిర్ణయించింది. ఈ క్రింది రైళ్ళు 25వ తేదీ నుండి కొరిగి నడిస్తాయి. వార్దా—కాజీపేట పసింజర్లు, వీరజ—కొల్హాపుర్ పసింజర్లు, దోర్నకల్—భద్రాచలం, దోర్నకల్—సింగరేణి పసింజర్లు, కర్నూలు—దోనాచలం పసింజర్లు, లండా—మీరట్ పసింజర్లు, హుబ్లి ధార్వార్ మధ్య తిరిగే లోకల్ రైళ్లు.

కాచిగూడ—పూర్ మధ్య బి సరిమితం చేయబడిన కాచిగూడ—మన్మాడ్ పసింజర్ పూర్తిదూరం నడుస్తుంది.

రాష్ట్రపతి వేసవి విడిది సిమ్లా

సిమ్లా, మే 23: రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి నీలం సంజీవ రెడ్డి వేసవి విడిదికి సిమ్లా వెళ్లారు. రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి, శ్రీమతి నీలం సంజీవ రెడ్డి ఈ నెల 12వ తేదీన సిమ్లా వెళ్లారు. రాష్ట్రపతి సిమ్లా చేరుకుని ఆ రోజు రాష్ట్రపతి భవన్ లో విశ్రాంతి తీసుకున్నారు. రాష్ట్రపతి సిమ్లా చేరుకుని ఆ రోజు రాష్ట్రపతి భవన్ లో విశ్రాంతి తీసుకున్నారు.

జనతా ప్రభుత్వాల పని తీరుపై మదింపు సంఘాలు: జె. పి. సమ్మతి

పట్నా, మే 23: దేశంలో జనతా పార్టీ ప్రభుత్వం పనిచేస్తున్న తీరును మదింపు వేయటానికి కేంద్ర స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ కమిటీలను ఏర్పాటు చేయాలని శ్రీ జయప్రకాశ్ నారాయణను అఖిల భారత యువజనతా అధ్యక్షుడు శ్రీ పి. మాయాకృష్ణన్‌నాయక్తాగల అయిదుగురు సభ్యుల ప్రతినిధిబృందం విజ్ఞప్తి చేసింది.

శ్రీ జె. పి. ఈ సూచనను అంగీకరించినట్లు తెలుస్తున్నది. ప్రతినిధిబృందంలోని సభ్యులు పాల్గొన్నారు. గురించి శ్రీ జె. పి. కి వివరించారు.

ఎందుకు, ఏమిటికి మీరు వేచి యుంటారు

పరిమితంగా మాత్రమే

"పద్మావతి" గ్రూపులో

చేర్చుకొనబడుదురు.

పూర్తిగా బ్యాంకు పూచీ వుంటుంది.

త్వరపడండి !!

అధిక వివరాలకు సంప్రదించండి / వ్రాయండి

సమీపమందలి బ్రాంచి లేదా ఏజంటు లేదా

గుజరాత్ సేవింగ్స్

5-1-751, బ్యాంకు స్ట్రీట్, కోఠి
బాజ్‌మహల్ హోటల్ ఎదురుగా,
హైదరాబాదు 500 001. టెలిఫోను: 57406
గాంధీనగర్, బీనరల్ రోడ్డు,
విజయవాడ-3. టె. 72159
46-22-5 స్టేషన్ రోడ్డు,
దోండపర్తి, విశాఖపట్నం-16.
1-6-51, మార్కెట్ రోడ్డు క్లాక్‌టవర్‌వద్ద,
జగిత్యాల, కరీంనగర్ జిల్లా.
నుజెదార్ క్లినిక్ మేడపై న, గాంధీచౌక్,
నిజామాబాదు.
1-5-5, కాన్వ రోడ్డు, కరీంనగర్.
రాష్ట్రపతి రోడ్డు, నల్గొండ.
3.8-27, షా బజార్, మహబూబ్‌నగ
23/11.40 నేరెల్లా భవనం, ఎల్లూరు
బజారు, గుంటూరు-3.
18/177, నెహ్రూ రోడ్డు, కర్నూలు.
8-24-151 కె.వి.పి. భవనము,
మెయిన్ రోడ్డు, రాజమండ్రి.
71, చంద్రలోక్ భవనము,
111 నరోజినీదేవి రోడ్డు, కోఠిమండర్ వద్ద
ఎదురుగా, సికింద్రాబాదు.
బస్సుస్టాండు దగ్గర, పి. టి. పిర్మల్.
21-186 పాపకార్ పటేల్‌హెడ్ సి తో
కడప.

37.1-238, బ్రంకు రోడ్డు, ఓంగోలు.
నాజ భవనము, మునిసిపల్ బస్సుస్టాండు, శ్రీకాకుళం.
7-142 ప్రకాశ్ రోడ్డు, అనంతపురం.
15 కె.వి. మునిసిపల్ భవనము,
బ్రంకు రోడ్డు నెల్లూరు.
8.3-31 సుందర్ టాకీసు రోడ్డు, ఖమ్మం-1.
ఆత్రేయ విలాస్ మెయిన్ రోడ్డు,
మచిలీపట్నం పి.టి.
గణేష్ భవన్, హనుమకొండ చౌరస్తా, వరంగల్
లోను రోడ్డు, రామకృష్ణ థియేటర్
ఎదురుగా, తెనాలి.
1-5-50 గంజ్ రోడ్డు, కామారెడ్డి.
పి.ఆర్. రావు భవనము, మెయిన్ రోడ్డు
కాకినాడ
ఆర్వన్ బ్యాంకు రోడ్డు, బాటా దగ్గర
బరహంపూర్-1.
రాధికా హోటల్ దగ్గర, మేమారెడ్డి
భవనము, కారి
Regd. No 3 దర్గా బజార్, వ్రేదుర్తూరు.
మునిసిపల్ భవనము, మేడపైన
ఆరోని
పి.వి. యస్.మన్‌పవన్ కెమికల్స్ విరి
లుర్తూరు.

హెడ్ ఆఫీసు: 518, కతారాపేట రోడ్డు, బొంబాయి 400 002.
టెలిఫోను: 310605-310533 టెలిగ్రామ్: సుపర్‌యూనిట్.

కృష్ణ, వెంకటేశ్వర, బాలాజీ, తిరుమల & తిరుపతి గ్రూపుల
1978 సం. మే నెల డాలు చిత్తూరులో 31 మే, 1978
తేదీ సా. 6 గంటలకు తీయబడును.

కలకత్తా, మే 23: అనేక రంగాలలో

పశ్చిమబెంగాలు వామపక్ష ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా యువజనతా నిర్వహించిన శాసనోల్లంఘన ఉద్యమంలో జనతా పార్లమెంటుసభ్యులు డా. బి. కే. మండల్, శ్రీ ఎం.ఎం. హాస్సన్, జనతా శాసనసభ్యుడు లక్ష్మీ బి, కె. శాస్త్రిలో పాటు మొత్తం 543 మంది అరెస్టు అయ్యారు.

నసత్ భుట్టో నిర్బంధం పొడిగింపు

ఇస్లామాబాద్, మే 23: భుట్టో పదవి నుంచి శ్రీమతి నసత్ భుట్టో నిర్బంధాన్ని మరో మూడు నెలలు పొడిగించారు. ఇదివరకటి నిర్బంధం గడువు పోమవారంతో తీరిపోయింది. ఇది అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది.

ఇంతకుముందు ఆమె నిర్బంధాన్ని నవాలు చేస్తూ దిఖిలైన దరఖాస్తు విచారణ సందర్భంలో కొత్త నిర్బంధం ఉత్తరువేదీ జారీ కలేదని లాహోర్ హైకోర్టుకు తెలియచేయబడింది.

శ్రీమతి నసత్‌ను ఆదివారంనాడు ఖయిదులో ఉన్న భర్తను కలుసుకుని నిమిత్తం రావల్పిండి తీసుకు వెళ్లారు. శ్రీ భుట్టోకు విధించిన మరణశిక్షపై అప్పీలు విచారణ సుప్రీంకోర్టులో బుధవారం ప్రారంభం కావడానికి అయిదు రోజులముందు ఆయనను కూడా రావల్పిండి తీసుకు వెళ్లారు.

రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పుల రద్దు

హైదరాబాదు, మే 23: పాటశాలల వసతి గృహాలకు ఇది వరకు చేసే సహాయాన్ని 1978—79 విద్య సంవత్సరం నుండి సాంఘికసంక్షేమశాఖ నిలిపివేస్తున్నది.

పాటశాలలకు అనుబంధంగా ఉండే వసతి గృహాలలో నివసించే షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తరగతులు, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఈ ఏడాది నుండి రెసిడెన్షియల్ స్కాలర్ షిప్పులను కేటాయించాలని ఈ రకమైన విద్యార్థులకు వెనుకబడిన తరగతుల శాఖ డైరక్టరు, సాంఘిక సంక్షేమ శాఖ డైరక్టరు, నివాజాతుల సంక్షేమ శాఖ డైరక్టరు ఆధీనంలో ఉండే ప్రభుత్వేతర వసతి గృహాలలో పాఠ్యాన్ని నిర్వహిస్తారు. అన్ని పాటశాలలవసతిగృహాల యాజమాన్యానికి యిక ముందు ఏ విధమైన నిధులను సాంఘిక సంక్షేమ శాఖ అందజేయదని సాంఘిక సంక్షేమ శాఖ డైరక్టరు శ్రీ ఎస్. ఎస్. జయరావు ఒక ప్రకటనలో తెలిపారు.

హరిజన స్త్రీపై అత్యాచారం: పోలీస్ అధికారి అరెస్ట్

భద్రాచలం, మే 23: ఖమ్మంజిల్లా బూర్గంపాడు తాలూకా కోయిదా పోలీస్ స్టేషన్ సబ్—ఇన్‌స్పెక్టర్ మోహన్‌దాస్‌ను కుకునూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈనెల 12న భద్రాచలం తాలూకా పి.ఆర్.పురం ప్రాంతంలోని జీడిగుప్పు గ్రామంవద్ద అరెస్టు చేసినట్లు అందిన సమాచారంవల్ల తెలిసింది.

బూర్గంపాడు, తాలూకా నార్లవరం గ్రామంలో 29ఏప్రిల్ నెలలో సంభవించిన లగ్గి ప్రమాదం విషయంలో పర్కమంత్యయ అనే హరిజనుణ్ణి అనుమానించి అరెస్టుకొరకు వెదికించగా అతడు గ్రామంలో లేదని తెలియగానే అతని భార్య అచ్చమ్మను నిర్బంధించి మీ ఇంటికి మీరే నిప్పుపెట్టి వారిని అడను హింసించినట్టు చెబుతున్నారు.

ప్రస్తుతం దెబ్బలు తిన్న ఆమెను ఖమ్మం జిల్లా సూర్యాపేటలోని వద్దకు తీసుకొని వెళ్ళగా అమెపై జరిగిన అత్యాచారాలు వివరణ జరిపి చ్యుతిరేకుండా గ్రామస్థులు వారు గ్రామస్థులకు బహిరంగ యిచ్చిన ఖమ్మం జిల్లా సైన్య శాలలో చెప్పారు.

ఇటీవల రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడు అయిన సభా ప్రతిపక్ష నాయకులు శ్రీగౌరు లక్ష్మణ ఖమ్మం నిర్వహించిన సమావేశంలో ఈ విషయాన్ని తెలుగుదేశం అన్నారు. అచ్చమ్మను చూసి ఆమె వాగ్

ఈ రోజు మీరు
హైదరాబాద్ లో
సుల్తాన్ బజార్ కి
వస్తున్నారా ? అయితే మా
గోదావరి సేవింగ్ సిండికేట్ బ్రాంచికి
దయచేయండి.

మీరు చేసే అతి చిన్న పొదుపు రూ. 100/-అయి మీరు గెలుపొందుటకు లక్షాది రూపాయల బహుమతులు.

మీకు తిరిగి వచ్చే డబ్బుకి తిరుగులేని భద్రత గ్యారంటీ! అవే మేము మీకు ఇచ్చే —

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
వారి క్యాష్ సర్టిఫికెట్

వెంటనే సంప్రదించండి.

రిజిస్టర్డ్ ఆఫీసు : పెద్దాపురం రోడ్, రాజమండ్రి-1. ఫోన్ నెం. 3383
బ్రాంచీలు : (1) గాంధీనగర్, విజయవాడ-520 003 (2) పెద్దాపురం రోడ్, కర్నూలు. (3) మహాత్మాగాంధీ రోడ్, విజయవగరం.

రిజిస్టర్ బ్రాంచి : గోదావరి సేవింగ్ సిండికేట్ సుల్తాన్ బజార్, హైదరాబాద్ పిన్‌కోడ్ : 500 001.

నరములు బలహీనత, శీఘ్రపతనము, అతిగా వస్తుశోకము, అన్ని విధ వ్యాధులకు (ఇ.డి.) అల్లోగుణ లకు ఉత్తమ చికిత్స
Phone: 74568 చేయబడును.
డా. రాయ్ (Govt. Regd)
సంప్రదించు వేళలు ఉ. 8 గం. 1—00 సా. 4—00 నుండి 9—30
ఆదివారం పెలవు లేదు.
రాయ్ మెడికల్ హోల్
బంజారా టాకీస్ పిక్చర్ మేడ్కాన్, విజయవాడ-3


అవకాశం చూడండి!
డిరెక్టర్ ప్రొడక్షన్
దేవదాసు మళ్ళీ పుట్టాడు
కలర్
దర్శకత్వం: వి. సర్దిగారాయుడు
తారకరామారావు

సంగారెడ్డి తాలూకాలో 3 వేల ఎకరాలలో పారిశ్రామిక వాడ

హైదరాబాదు, మే 23 : పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతం పటంచెరువు, రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి పై మంచి ప్రభావం చూపించినందుకు ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి సంతోషాన్ని వ్యక్తపరచారు. పటంచెరువు పారిశ్రామిక ప్రాంతం అధికారుల, ఆవుత్సాహికుల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఇదే విధంగా హైదరాబాదు పరిసర ప్రాంతాలలోను, ఇతర ముఖ్య ప్రదేశాలను పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలుగా రూపొందించాలన్నారు.

సంగారెడ్డి తాలూకా, ఆమీన్‌పూర్‌కు సమీపానగల 2900 ఎకరాలను పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని రాష్ట్రపారిశ్రామిక ప్రాథమికమౌకర్యాల కల్పనా సంస్థ చేపడుతున్నట్లు 'ముఖ్యమంత్రి తెలిపారు. పారిశ్రామికవిభాగాలనుస్థాపించేటప్పుడు వాతావరణ కలుషణం ఏర్పడకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని పరిశ్రమదారులకు ముఖ్యమంత్రి సలహా యిచ్చారు. వాతావరణ కాలుష్య సమస్యను నివారించడానికి ఆవుత్సాహికులు కొంతకాలం పని చేయాలని ఆయన చెప్పారు.

పారిశ్రామికరంగంలో ఎదురయ్యే సమస్యలను అరం చేసుకుని, పరిష్కార మార్గాలను కనుగొనటానికి సన్నిహిత స్థాయిలో అధికారుల ఆవుత్సాహికుల సమావేశాలు ఇంకా ఎక్కువగా జరగాలని ముఖ్యమంత్రి కోరారు.

పటంచెరువుకు అవసరమైన మౌకర్యాలను గురించి శ్రీయుతులు కె. వి. కె. రాజు ఎస్. డి. ఎం. రావు, జనార్దనరావు ముఖ్యమంత్రికి వివరించారు. త్వరలో పటంచెరువు వద్ద 33 కిలోవాట్లు సబ్‌స్టేషన్ స్థాపించబోతున్నట్లు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ ఎస్. తాతారావు తెలియజేశారు. సమీప భవిష్యత్తులో పటంచెరువులో బస్సుడిపోను స్థాపించగలమని ఆర్. టి. సి. జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. ప్రభాకరరావు చెప్పారు. పటంచెరువు పారిశ్రామికవిభాగానికి పెద్దఎత్తున గృహాలను నిర్మించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రాష్ట్ర పారిశ్రామిక ప్రాథమిక మౌకర్యాల కల్పనా సంస్థ మేనేజింగ్ డైరక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి తెలిపారు.

రామచంద్రపురంలోని బి. హెచ్. ఇ. ఎల్. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను, పటంచెరువు పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతంలోని వోల్టాలిమిటెడ్‌ను, సిస్టెన్ పారిస్ రోడ్, నాగార్జున స్టీల్స్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. పంచాయితీరాజ మంత్రి శ్రీ ఎం. జగారెడ్డి, శాసనసభ్యుడు శ్రీ నరసింహారెడ్డి ప్రభృతులు ముఖ్యమంత్రి వెంట ఉండి ఈ పర్యటనలో పాల్గొన్నారు.

వ్యవసాయంలో క్రొత్త ప్రయోగం

న్యూఢిల్లీ, మే 23 : గ్రామీణ ప్రాంతాలలోని రైతులు అధికదిగుబడులను సాధించి, సత్ఫలితాలను పొందడానికి భారతీయ రైతులు ఎరువుల సహకార సంఘం ఆధునిక వ్యవసాయ సాంకేతిక విజ్ఞానం ద్వారా ఒక క్రొత్త ప్రయోగాన్ని ప్రారంభించింది. ఈ ప్రయోగాన్ని గోధుమ పండించే హర్యానా పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో అమలు చేస్తున్నారు.

ఒకే క్షేత్రం క్రింద సమగ్ర వ్యవసాయాభివృద్ధి ని అందజేయడానికి అభివృద్ధి విద్యా కార్యక్రమాలలో భాగంగా రెండేళ్ళ క్రితం కార్నాల్‌లో ఇఫ్కో ఒకరైతు సేవా పథకాన్ని ప్రారంభించింది. ఇఫ్కో తలపెట్టిన ఈ ప్రయోగం సత్ఫలితాలు ఇవ్వడంలో ఉత్తరాదిలోని ఆ మూడు రాష్ట్రాలలో ఎప్రిల్ నుండి మరో 42 కేంద్రాలు పనిచేయ నారంభించాయి.

తీరిక వేళల్లో ఉల్లాసం కల్గించే ప్రదేశాలలో వ్యవసాయానికి సంబంధించిన సాంకేతిక విజ్ఞానాన్ని రైతులంద జేయడమే ఈ పథకం ముఖ్యోద్దేశ్యం. రోహిత్, పిప్సార్‌లోని సేవాకేంద్రాలలో ఈ పథకం ద్వారా లాభాలను పొందిన రైతులను ఇటీవల కొంతమంది పత్రికా విలేకరులు కలిశారు. రైతులకు అవసరమైన సహాయాన్ని, విజ్ఞానాన్ని అందజేయడంలో ఇఫ్కో బాగాకృషి చేస్తున్నది.

ఆంధ్ర సచిత్రవారపత్రిక
చదవండి!

MEDICAL

హోమియోపతి డాక్టర్ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేయండి. వివరములకు: Board of Hemeopathic Practitioners, Punjab, Fazilka. (Punjab)

విజయవంతమయిన
13 వ వారంయుక్త వారం!
రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30
ముఖ్య గమనిక :— కొత్త చిత్రం విడుదల సందర్భమగా రేపటి నుండి సుదర్శన్ 70 ఎం.ఎం.లో బొమ్మరిల్లు చిత్రం లో జా ఉదయం 9 గంటల ప్రత్యేక ఆటలు కలవు.
శ్రీ ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్
బొమ్మరిల్లు
సాగర్ (అబిడ్స్—హైదరాబాద్) చిత్రాజి (సికిందరాబాద్)
సుదర్శన్ 70 ఎం.ఎం. (ఎయిర్‌కూల్డ్—హైదరాబాద్)
రోజూ ఉదయం 11—15 వి. ఆటలు
మాతమే—రెగ్యులర్ షో రేట్లపై)
నటరాజ్ (నల్గొండ)
సుందర్ (ఖమ్మం) లక్ష్మీ (వరంగల్)

నిన్నెవరో బతకు బాదరని ఆపాలకొట్టువాడు చెప్పాడు! నిజమేనా?
మంచం చూచి సందేహపడుతుంటాడు! అంతలాన్న మొగవాళ్ళే ఏంటా చేయలేకపోయారు! అందులో... ఇట్టాంటి కేసులా-ఊ!
కృష్ణ సమర్పణ
శ్రీ విజయ కృష్ణా మూవీస్
రౌడీరంగమ్మ
తారకరామ నవభారత్ త్రితారకరామ
శ్రీధర్ దర్శకత్వం విజయభాస్కర్
ఎం. ఎస్. రఘురామరావు సంగీతం: రాజ్‌కోటి
THARAKARAMA

మహిళాలోకంలో అఖండ విజయం!
ప్రతి స్త్రీకి కన్నవారిల్లు ఒక దేవాలయం! ముఖ్యంగా స్త్రీలోకాన్ని విపరీతంగా ఆకర్షిస్తోంది!
అంజలీదేవి తప్పనిసరి చూడండి
కన్నవారిల్లు
నిర్మాత-సంగీత దర్శకుడు: ఆదినారాయణరావు
దర్శకత్వం: కె. ప్రభాకర్
వెరైటీ లలిత్
NAVRANG

రామకృష్ణులు పెండతెర నవల
ప్రత్యేక ఆకర్షణలతో వస్తుంది.
మా పేజీలు అలెటెలో ముద్రించబడ్డ ఫొటోలు
ఎన్.టి.ఆర్. ఎ.ఎన్.ఆర్ ల పంచరంగుల జీవం (యూనిక్) కాలెండర్ పైజులు!
మరి మహాభారతంలో
[illegible] పాటల పుస్తకం
[illegible] పంపులను ఈ కాపీలకు రుమ్మడికాయలు
[illegible] (వి.పి.పి. పద్ధతి లేదు)
పిల్లలకు బహుమానిక మరపురాని బహుమతి కాపీలు పంపిస్తాము.
(వి.పి.పి. లో కాపీలు పంపబడవు)
పెండితెర నవల 4/- రూ. మాత్రమే!
MANOJ ARTISTS 4 MADURAVEERAN KOIL STREET MADRAS-600 017.

"మీనాక్షి, ఏదోపాపం యౌవనంలో వుండి తప్పు చేసావు- గనక కావాలంతో డబ్బిస్తాను పెళ్ళి పెళ్ళి చేసుకో— అదీ కాదంటావా బాటుమాటుగా తల్లులైన వాళ్ళకి శ్రీమతి శకుంతలా దేవి చూపించిన దారుంది-గోదారి-పెళ్ళి దాంట్లో దూకు."
కవితా ఆర్ట్ ప్రొడక్షన్స్
కాలాంతకులు
దర్శకత్వం కె. విశ్వనాథ్, B.Sc
నిర్మాత డి. వి. యస్. రాజు
VIJAYA

సుందర్ లాల్ నహతా సమర్పించు
శ్రీ కాంత్ పిక్చర్స్
ఓపిల్లా కాచుకో మనదెబ్బ చూసుకో బిక్కని పిట్టనకొట్టేదాక పట్టేవదలనే .....
హీరోలకు హీరో కృష్ణ నటించిన మరపురాని చిత్రం
ఏజెంట్ గోపి
దర్శకత్వం: కె. యస్. దాస్
నిర్మాత: శ్రీకాంత్ నహతా
సంగీతం: సత్యం
శ్రీకాంత్ లలిత్
MOULIS

జి. కామరాజు సమర్పించు
శ్రీలక్ష్మీనారాయణ ఎంటర్‌ప్రైజెస్
మే 27 ఉదయం
వస్తున్నారు!
పుట్టినిల్లు మెట్టినిల్లు
కలర్
దర్శకత్వం: యస్. డి. లాల్
నిర్మాతలు: కుదరవల్లి సీతారామస్వామి-గుమ్మళ్ళ లక్ష్మణరావు
పాటలు: గొల్లపూడి సంగీతం: చక్రవర్తి మాటలు: పరుచూరి ఫోటో: పి. సి. రాజన్ కళ: బి. నాగరాజన్ స్టంట్: మాధవన్ ఎడిటింగ్: గోవిందస్వామి నృత్యం: సలీమ్
ఆంధ్ర-నైజాం: పూర్ణ
డిస్ట్రిబ్యూటర్: రమణా మూవీస్
గుంటూరు: గణేష్ ఫిలిమ్స్ (విజయవాడ)
పశ్చిమగోదావరి: పాండురంగ ఫిలిమ్స్ (ఏలూరు)
మైసూర్: ఆరాధనా ఫిలిమ్స్
ఒరిస్సా: శ్రీవెంకటేశ్వర ఫిలిం ఎక్స్ఛేంజ్ (జైపూర్)
NAVRANG